# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 29, జనవరి 2025 | 16 పేజీలు


## గుంటూరు పల్లె రైతులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్



16లో.. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

# హన్మకొండలో దారుణం



2 లో..

కాసేపు ఆగితే అనర్థం జరగక పోవచ్చు ఏమో...

ఇప్పుడు తప్పు ఎవరిది అని అనలేము...

తొందరపాటు ఎవరిది అయిన నిండు ప్రాణం బలి..

క్షణిక ఆవేశంతో తిరిగి రాని లోకాలకు..

ఇప్పుడు ఎంత మొత్తుకున్నా నష్టం పూడ్చలేము..

ఎవరిని నిందించిన పాపం బిడ్డ రాదు..

సంఘటన తెలిసిన ప్రతి ఒక్కరు అయ్యో పాపం బిడ్డ అంటున్నారు..

హన్మకొండ బ్యూరో, (ప్రభాత వార్త): హన్మకొండ జిల్లా కేంద్రంలో మంగళ వారం మధ్యాన్నం జరిగిన ఇంటర్ విద్యార్థినీ ఆత్మహత్య సంఘటన అందరినీ కలచి వేసింది. అయ్యో పాపం బిడ్డ అంటూ చలించని వారు లేరు.కాసేపు ఆగితే అనర్థం జరగక పోవచ్చు ఏమో అని అంటున్నారు. ఇప్పుడు తప్పు ఎవరిది అని అనలేము, తొందరపాటు ఎవరిది అయిన నిండు ప్రాణం బలి అయ్యిందనీ నగర వాసులు బాద పడుతున్నారు. క్షణిక ఆవేశం తిరిగి రాని లోకాలకు బిడ్డ పోయిందని అంటున్నారు. ఇప్పుడు ఎంత మొత్తుకున్నా నష్టం పూర్చలేము, ఎవరిని నిందించిన పాపం బిడ్డ రాదు, సంఘటన తెలిసిన ప్రతి ఒక్కరు అయ్యో పాపం బిడ్డ అంటున్నారు.అస్సలు విషయానికి వస్తె గోపాల పురం పరిధిలో ఇంటర్ చదువుతున్న విద్యార్థి నీ తన స్నేహితుడితో మాట్లాడుతున్న సమయంలో అప్పుడే ఇంటికి వచ్చిన తండ్రి నీ చూసిన అబ్బాయి బయటికి పరుగు తీసాడు.



2 లో..

ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవలు మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన ఏఎన్ఎస రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..

వైద్యుల నిర్లక్ష్యం ఖరీదు కుటుంబరావు మరణమని ఆవేదన...

రోగులను తరలించే కేంద్రాలుగా ప్రభుత్వ ఆసుపత్రులు మారాయని ఆగ్రహం...

రిఫరల్ పేరుతో చంపేస్తున్నారు అని మండిపాటు..

కుటుంబరావు మరణానికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్..

# రోగం వస్తే... చచ్చుడేనా.?

ములుగు జిల్లా ప్రభాత వార్త :

ములుగు జిల్లా, వెంకటాపురం (నూగురు) మండలంలోని బర్లగూడెం గ్రామానికి చెందిన తాటి.కుటుంబరావు ప్రమాదానికి గురై సరైన సమయంలో వైద్యం అందక మరణించాడని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహామూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి ఏజెన్సీలో వైద్యం పైన వినతిపత్రం ఇచ్చారు.ఈ మధ్య కాలంలో ప్రభుత్వ వైద్య ఆసుపత్రులు ఒక చోట నుండి మరొక చోటికి రోగులను, క్షత గాత్రులను తరలించే రవాణా కేంద్రాలుగా మారినాయని కలెక్టర్ కి తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం



2 లో..

మూడు రోజుల్లో మోగనున్న ఎన్నికల నగారా..?

మూడు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్..?

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మూడు రోజుల్లో ఎన్నికల నగారా మోగనున్నట్లు సమాచారం. ఈ మేరకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఓ మంత్రి తమ కార్యకర్తలకు సూచించినట్లు తెలిసింది. సంవత్సర కాలంగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్న గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. రానున్న మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు కృషి

రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ నియోజకవర్గం లోని పలు డివిజన్ లలో రూ 1.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



2 లో..

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త : రాష్ట్రంలో హైద్రాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ తెలిపారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజక వర్గ బల్దియా పరిధిలోని 12, 21, 24, 32, 41 వ డివిజన్లలో కోటి 50 లక్షల రూపాయల బల్దియా సాధారణ నిధులతో సి సి రోడ్ లు డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.




## వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు కృషి




మొదటిపేజీ తరువాయి

నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యుఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని వాకడే, అదనపు కలెక్టర్ సంధ్య రాణి కార్పొరేటర్లు కావేటి కవిత, మహమ్మద్ ఫుర్కాన్, పోశాల పద్మ, వల్లం పద్మ, రామా తేజేశ్వి శిరీష్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, బల్దియా ఈ ఈ శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్ ,డి ఈ రాజ్ కుమార్ ఏ ఈ హరికుమార్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో తెలంగాణ రూపురేఖలు మార్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రణాళికలు రూపొందించి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిధుల వరద కురిపించారని మంత్రి శ్రీమతి కొండ సురేఖ తెలిపారు. ఒక వైపు మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడంతో పాటు మరోవైపు ప్రజల చిరకాల స్వప్నమైన భూగర్భ మురుగు కాలువల వ్యవస్థను సహకారం చేసేందుకు సర్వే చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోపే మొదటి విడతలో కొన్ని సంక్షేమ ఫలాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీ పై సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ చికిత్స పరిమితిని 10 లక్షల వరకు పెంచడం తదితర పథకాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. రెండో విడతలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టి ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ఈనెల 26వ తేదీన లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగిందన్నారు. అర్హులైన నిరుపేదలకు దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అనంతరం శాఖరాశి కుంట నుండి కీర్తి బార్ వరకు గల నాలాను పరిశీలించి నాల కు ఆనుకొని ఉన్న స్థలం ఆక్రమణకు గురికాకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే నిర్వహించాలని, బల్దియా అధికారులను నాలాను శుభ్రం చేయాలని మంత్రి ఆదేశించారు.

## రోగం వస్తే... చచ్చుడేనా...?

మొదటిపేజీ తరువాయి

ఒక మారుమూల గ్రామం నుండి పాము కాటుకు గురయి మండలంలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్తే వైద్యులు నలభై కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏటూరునాగారం ప్రభుత్వ వైద్య శాలకు రిఫర్ చేస్తారని,అక్కడ వైద్యులు చూసి డెబ్బై కిలోమీటర్ల దూరంలో ఉన్న ములుగు ఆసుపత్రికి రిఫర్ చేస్తారని,అక్కడ వైద్యులు హన్మకొండ ఎంజిఎం కి తరలిస్తారని వివరించారు. ఈలోపు ప్రమాదానికి గురైన క్షతగాత్రుడు , పాము కాటుకు గురైన వారు ,గుండె పోటుకు గురైన ఇతర రోగులు కానీ మార్గమధ్యలోనే మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పేదప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైద్యుల పైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరినారు. కనీసం గ్రామీణ ఆర్ఎంపి వైద్యులు చేసే ప్రథమ చికిత్స కూడా అందివ్వడంలేదన్నారు. వెంకటాపురం,వాజేడు మండలాల్లో ఉన్న ప్రజలకు అత్యవసర పరిస్థితులలో ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందక అనేక ప్రాణాలు ప్రయాణ మార్గంలోనే గాల్లో కలుస్తున్నాయి అన్నారు.వైద్యుల నిర్లక్ష్యం పేద,మధ్యతరగతి ప్రజలకు శాపంగా మారిందని కలెక్టర్ కి తెలిజేశారు. అనంతరం నర్సింహా మూర్తి మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వ వైద్యం అందక ఏజెన్సీ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రభుత్వం పైన మండిపడ్డారు.కరోనా సమయంలో క్లినికల్ పరీక్షలు జరగని కోవిషీల్డ్, కోవాగ్జిన్ లాంటి వాక్సిన్స్ ఇవ్వడంతో పెద్ద చిన్న అనే తేడా లేకుండా గుండె పోటు మరణాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. గుండె పోటుకు గురైన వారిని వందల కిలోమీటర్లు దూరంలో ఉన్న హాస్పిటల్ కి తీసుకెళ్లే లోపే చనిపోతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే 70 శాతం ప్రజలు ఉన్నప్పుడు అధిక శాతం ఉన్న గ్రామీణ ప్రాంతం లో వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది అని విమర్శించారు.పేద ప్రజల ప్రాణాలకు రక్షణ లేని దుస్థితి ఏజెన్సీ ప్రాంతంలో ఏర్పడిందని మండిపడ్డారు.ప్రజలు ఓటేసి ప్రభుత్వాలను ఏర్పాటు చేసేది ఆరోగ్య సేవలు అందక చనిపోవడానికేనా అని ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్యం అందక మరణించే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు కలెక్టర్ కి




తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం అందక సంభవిస్తున్న మరణాలకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి అని నర్సింహా మూర్తి డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఏజెన్సీ వైద్యం పైన దృష్టి పెట్టాలన్నారు. స్వతాగా ఎమ్మెల్యే డాక్టర్ కాబట్టి ఏజెన్సీ వైద్య సమస్యల పైన అవగాహన ఉంటుందని గుర్తు చేశారు. సరైన వైద్యం లేక పోవడంతో రెండు మండలాల ప్రజలు భయం గుప్పిట్లో బిక్కు బిక్కుమని బ్రతుకుతున్నారని తెలిపారు. మారుమూల మండలాలకు వైద్యులు ఎవరూ రావడానికి ఇష్టపడడం లేదని కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారని అన్నారు. త్వరలోనే వైద్యులను నియమిస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేసారు.వాజేడు మండలం చెరుకూరు గ్రామంలో వలస గిరిజనేతరుడు చేస్తున్న అక్రమ నిర్మాణాన్ని తొలిగించాలని కూడా కలెక్టర్ ని కోరడం జరిగిందన్నారు. ఎల్టిఆర్ పెసా చట్టాల అమలు జరిగేలా చూస్తా అని కలెక్టర్ తెలిపారని అన్నారు. రామచంద్రపురం ఆదివాసి రైతులు గిరిజనేతరుల పట్టా ల్యాండ్స్ పై ఇసుక క్వారీ అనుమతులు పొందాలని చూస్తున్నారని ఈసి అనుమతులు ఇవ్వొద్దని కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు.చెరుకూరు, రామచంద్ర పురం గ్రామాల ఆదివాసీలు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

సంవత్సర కాలంగా ప్రత్యేక అధికారుల పాలనలో అవస్థలు ఎదుర్కొన్న ప్రజలకు త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇబ్బందులు తొలగనున్నాయి. ప్రస్తుతం హనుమకొండ జిల్లాలో 208, వరంగల్ జిల్లాలో 323, జనగామ జిల్లాలో 281, మహబూబాబాద్ జిల్లాలో 461, ములుగు జిల్లాలో 174, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 241 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ మొత్తం 1,688 పంచాయతీల్లో 83 మేజర్ గ్రామ పంచాయతీలు. 2024 జనవరి 31న గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 2 నుండి ప్రత్యేక అధికారుల పాలనలోకి గ్రామపంచాయతీలు వచ్చాయి. సంవత్సర కాలంగా ప్రత్యేక అధికారులు గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. నిధులు రాక నానా అవస్థలు పడ్డారు. తాజా మాజీ సర్పంచులు కూడా నేటికీ బిల్లులు రాక ఎదురుచూస్తూనే ఉన్నారు. అప్పులు తెచ్చి పనులు చేయగా బిల్లులు రాకపోవడంతో వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు చెల్లించాలని ఆందోళనలు కూడా చేపట్టిన సంగతి తెలిసిందే. నేటికీ ఇంకా బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం జరుగుతుండడంతో ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ఉండేందుకు మూడు రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో, రాష్ట్ర మంత్రుల్లో చర్చ జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వము కుల గణన కార్యక్రమం కూడా పూర్తి చేసిన సంగతి తెలిసిందే. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కావలసి ఉంది. ఓటర్ల జాబితాలను విడుదల చేశారు. పోలింగ్ కేంద్రాలను సిద్ధంగా ఉంచారు. పత్రాలను కూడా ముద్రించారు. ఏ క్షణాన నోటిఫికేషన్ వచ్చిన వెంటనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉంది. ఏర్పాట్లు సైతం పూర్తి చేసుకుంది. ఇది ఇలా ఉండగా 6 గ్యారంటీలను కూడా అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం ఇక స్థానిక సమరానికి సిద్ధమయ్యేందుకు నోటిఫికేషన్ జారీకి సిద్ధమైంది. ఈనెల 26న ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. అంతకుముందు మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి పథకాన్ని అమలు చేసింది. ప్రస్తుతం రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రారంభించింది. మొదట విడతగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాలను అమలు చేస్తున్నారు. మిగిలిన గ్రామాలను కూడా ఎంపిక చేసి పథకాలను అర్హులకు అందించనున్నారు. పథకాల అమలు ప్రారంభించాకే ఎన్నికలకు వెళ్లాలనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు సాగుతుంది. అందులో భాగంగానే నోటిఫికేషన్ కూడా మూడు రోజుల్లో రానుంది. ఇప్పటికే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు అధికార పార్టీ శ్రీకారం చుట్టింది. ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు జరుగుతూనే ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ నోటిఫికేషన్ రాగానే ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగుతాయి.

## హన్మకొండలో దారుణం

మొదటిపేజీ తరువాయి

అతని వెంట అమ్మాయి తండ్రి వెంబడించాడు. అదే సమయం లో అమ్మాయి ఏమీ అనుకుందో వెంటనే ఊరి వేసుకొని ఆత్మ హత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న కె యు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఆర్థిక సహాయం




**నల్లబెల్లి, జనవరి 28, ప్రభాతవార్త**

మండలంలోని నాగరాజుపల్లి పరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గీసుగొండ మండల కేంద్రానికి చెందిన పసునూటి స్వాతి కళ్యాణ్ దంపతులు ఇతర దేశాల్లో సైంటిస్టులుగా విధులు కొనసాగిస్తూ వారి కుమార్తె స్వాతి జన్మదినోత్సవం సందర్భంగా వారి ఆత్మీయ మిత్రుడు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్నకంటి రామ్మూర్తి ద్వారా పాఠశాల మౌళిక వసతుల కోసం పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రామ్మూర్తి మాట్లాడుతూ అమెరికా దేశంలో సైంటిస్టులుగా స్థిరపడ్డ స్వాతి కళ్యాణ్ దంపతులు మాతృదేశంపై ఉన్న ప్రేమతో విద్యార్థులకు దేశ ప్రజలకు తోచినంత సేవ చేయాలని సంకల్పంతో ఇలా పాఠశాలలకు తమవంతుగా స్టడీ మెటీరియల్‌ను అందించడంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజన్‌బాబు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ఇటుకబట్టి కార్మికుల కూలి రేట్లు



**నల్లబెల్లి, జనవరి 28, ప్రభాతవార్త**

నర్సంపేట డివిజన్లోని వివిధ మండల కేంద్రాలలో వివిధ గ్రామాలలో ఇటుకబట్టి యాజమాన్యాలు ఇటుకలను తయారు చేస్తున్న సందర్భంలో గత ఒప్పందం ప్రకారం ప్రస్తుతం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల కనుగుణంగా ఇటుకబట్టి కార్మికుల వేతనాలు పెంచుకునేటట్లు గత డిసెంబర్ 18న యాజమాన్యాలకు ఇటుకబట్టి కార్మికులు డిమాండ్ నోటీసులు ఇచ్చారు. నోటీసు ఇచ్చిన 15 రోజులకు యాజామాన్యం స్పందించాల్సి ఉన్నప్పటికీ అలా యాజమాన్యాల స్పందించకపోవడంతో 2025 జనవరి 19 రెండు ఇటుకబట్టి కార్మికులు సమ్మె చేయడంతో ఇటుకబట్టి యాజమాన్యాలు దిగొచ్చి ఒప్పందం చేసుకున్నారు. ఈ క్రమంలో పెంచిన ఇటుక తయారీ ధరలను వారు నిర్ణయించి ఒప్పందం చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కామెడి గంగుల దయాకర్ మాట్లాడుతూ ఇటుక బట్టీలు తయారయ్యే రంగం పూర్తిగా అసంఘటిత రంగమైనప్పటికీ కార్మికులు ప్రస్తుతం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా తమ వేతనాలు పెంచుకోవడం సంతోషకరమైనటువంటి విషయమన్నారు. ఆ కార్యక్రమంలో ఐఎఫ్టియు నర్సంపేట ఏరియా అధ్యక్షులు బరిగెల కుమార్, డివిజన్ నాయకులు గొర్రె ప్రదీప్, రాజేందర్, సురేష్, రాజు, శైలజ, దేవేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యుజిసి ముసాయిదా తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నాం

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 28 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంతబోధనా ఆచార్యుల సర్వసభ్య సమావేశం విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో మంగళవారం ఆచార్య ఎ.సదానందం అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమంలోని ఎజెండాలో భాగంగా యు.జి.సి.ముసాయిదాపై చర్చించారు. వైస్‌ఛాన్స్‌లర్‌ల నియామకంపై నూతన యు.జి.సి. నిబంధనలను వ్యతిరేకిస్తున్నట్టు, ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకం అని, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మెరిట్, పరిశోధనల భూమికగా ఎంపిక చేయాలనీ వక్తలు తెలియ చేశారు. అదేవిధంగా నూతన నియామకాలలో ఉన్న నిబంధనల స్థానంలో పాత నిబంధనలు కొనసాగాలని, నెట్, జాతీయస్థాయి పరీక్షలను, పీహెచ్‌డీలను ఉన్న అభ్యర్థులను మాత్రమే అర్హత ఇవ్వాలని ఆచార్య వి.రవీందర్ కోరారు,



రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఉద్యోగ విరమణ వయస్సు పెంపు పైనే కాకుండా నూతన నియామకాలు చేపట్టాలని కోరారు. కేంద్రం, రాష్ట్రం ప్రకటించిన విధంగా బడ్జెట్‌లో విద్యకు కేటాయింపులు జరగాలని కోరారు. తదుపరి రెండు సంవత్సరాలకు అధ్యక్షులుగా ఆచార్య ఎ.సదానందం, కార్యదర్శిగా ఆచార్య వి.రవీందర్, కోశాధికారిగా ఆచార్య జి.వీరన్న, వైస్ ప్రెసిడెంట్‌గా ఆచార్య ఎం.ఎర్రగట్టు స్వామి, జాయింట్ సెక్రటరీగా ఆచార్య సమ్మయ్య, కార్యవర్గసభ్యులుగా ఆచార్య కె.సుధాకర్‌ను తిరిగి కొనసాగించాలని సర్వసభ్య సమావేశం నిర్ణయం తీసుకుంది. ఆచార్య వి. రవీందర్ తన నివేదిక సమర్పించారు, గత సంవత్సరాల అకౌంట్స్ ను కూడా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమం లో విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎన్. లింగమూర్తి, ఆచార్య ఇక్బాల్ అలీ, ఆచార్య ఎం.కిష్టయ్య, ఆచార్య కే.పాపిరెడ్డి, ఆచార్య ఎ.సీతారంనాయక్, ఆచార్య ఎస్.జగన్నాథస్వామి, ఆచార్య కే. పురుషోత్తంతో పాటు పలువురు విశ్రాంత ఆచార్యులు హాజరయ్యారు.

## సీనియర్ అసిస్టెంట్‌లకు సూపరింటెండెంట్‌లుగా పదోన్నతి

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 28 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాయలయ ఇద్దరు సీనియర్ అసిస్టెంట్‌లకు సూపరింటెండెంట్‌లుగా పదోన్నతి కల్పిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారి చేశారు. సూపరింటెండెంట్ పదోన్నతి పొందిన వారిలో యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల సీనియర్ అసిస్టెంట్ బి.సి.ఎం.రాజు, యూనివర్సిటీ న్యాయ కళాశాల సీనియర్ అసిస్టెంట్ ఆర్. స్వరూపరాణి ఉన్నారు. వీరిని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## ఎన్‌సీసీ క్యాడెట్‌లకు అభినందనలు

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 28 ప్రభాతవార్త :*



ఎన్‌సీసీ క్యాడెట్‌లకు ప్రిన్సిపల్ ఎస్.జ్యోతి అభినందనలు తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో 76వ గణతంత్ర దినోత్సవంకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ యొక్క కార్యక్రమానికి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి ముగ్గురు ఎన్‌సీసీ కాడేట్స్ పదోవ బెటాలియన్ ఆర్మీ వింగ్ నుంచి క్యాడట్ మహమ్మద్ బాబా, క్యాడట్ ఎమ్.సాయికిరణ్, నాల్గొవ ఎయిర్ స్క్వోడ్రాన్ ఎన్‌సిసి క్యాడట్ వారంట్ ఆఫీసర్ బి.వెంకటేశ్వరావు పాల్గొని కళాశాలకు వచ్చినందున వారికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి అభినందిస్తూ చదువుతోపాటు ఎన్‌సీసీలో కఠోరమైన శిక్షణపొంది దేశానికిసేవ చేయాలని కోరారు. అలాగే సామాజిక సేవలో పాల్గొని కళాశాల పేరు ప్రతిష్టను నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సిసి అధికారులు లెఫ్టినెంట్ డాక్టర్ స్వామి షాడా, ఫ్లైయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి ప్రసాద్ పాల్గొన్నారు.

## యుజీసీ పేస్కేల్ అమలుచేయాలని నల్లబ్యాడ్జీలతో నిరసన

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 28 ప్రభాతవార్త :*

గత 20 ఏళ్లకు పైగా రాష్ట్రంలో 12యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లను క్రమబద్ధీకరిస్తూ యుజిసి పేస్కేల్స్ ను అమలు చేయాలని కోరుతూ, దాని తర్వాతనే కొత్త రిక్రూట్మెంట్ ను చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆల్ యూనివర్సిటీ స్టేట్ కోఆర్డినేషన్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం కాకతీయ యూనివర్సిటీలోని వివిధ కళాశాలలలో (కేయూ క్యాంపస్, కేయూ కో ఎడ్యుకేషన్, ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల) కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వద్ద క్యాంపస్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమ నిరసనను వ్యక్తం చేయడం జరిగింది. గత కొన్నేళ్లుగా రాష్ట్ర వర్సిటీలలో రిక్రూట్మెంట్ లేకపోవడం మూలంగా గత ప్రభుత్వ విధానాల మూలంగానే 20 ఏళ్లకు పైగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ యూనివర్సిటీలలో మిగిలిపోయారని, కాంట్రాక్టు అధ్యాపకులకు తగిన న్యాయం చేయకుండా కొత్త రిక్రూట్మెంట్ చేయడానికి ప్రభుత్వం పూనుకుంటే యూనివర్సిటీలను స్తంభింప చేస్తామని ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు తమఅభిప్రాయాలను వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో డా.సాదు రాజేష్, డా.సతీష్, డా.మదాసి కనకయ్య, డా.జూలసత్య, డా.చంద్ర శేఖర్, డా. రఘువర్ధనరెడ్డి, డా.నాగయ్య సూర్యనారాయణ, డా. సంగీత్, డా.ఆరూరిసూర్యం, డా.ప్రణీత, డా.వీణ, రాజేశ్వరి, సాహితీ, సిద్దార్థ, రంజిత్, డా.సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



## పీహెచ్‌డీ స్కాలర్స్ సమస్యలపై బీఆర్ఎస్‌వీ శాఖ వీసీకి నివేదన

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 28 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయంలో పలు విభాగాల్లో పరిశోధన చేస్తున్న విద్యార్థుల పలు ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలని క్యాంపస్ బిఆర్ఎస్వీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఇంచార్జ్ జెట్టి రాజేందర్ అధ్యక్షతన ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి ని కలిసి పలుఅంశాలతో కూడిన విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా విజ్ఞాపనపత్రంలోని వివరాలను తెలుపుతూ ప్రతి సంవత్సరం అడ్మిషన్ రెన్యువల్ ఫీజుకు విధించిన 20అపరాధ రుసుమును మొత్తానికి తగ్గించాలని, పరిశోధన టైటిల్ రుసుము గతంలో 200 రూపాయలు ఉండగా అమాంతంగా 2వేలకు పెంచగా అట్టి ఫీజును యథాతథ స్థితికి తగ్గించాలని, పి.హెచ్డి సబ్మిషన్ కోసం పెంచిన ఫీజు రూ.12,500 నుంచి రూ.5వేలకు తగ్గించాలని, పి.హెచ్డి కాలపరిమితి అనుమతి ఫీజు రూ.3వేలకు పెంచగా దానిని రూ.500లకు తగ్గించాలని లేఖలో విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.లేఖ ద్వారా నివేదించిన ప్రతి అంశాన్ని తక్షణమే పరిష్కరించాలని విద్యార్థి నాయకులు ఉపకులపతిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ మాజీ చైర్మన్, రాష్ట్ర నాయకులు కత్తెరపల్లి దామోదర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, అర్బన్ జిల్లా కో ఆర్డినేటర్ డా. ఆరూరి రంజిత్, విద్యార్థి విభాగం నాయకులు స్కాలర్స్ కలకోట్ల సుమన్, కందికొండ తిరుపతి, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్ కుమార్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు..

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

*చెన్నారావుపేట, జనవరి 28, ప్రభాతవార్త*



మండలంలోని బాపునగర్ గ్రామంలో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన లకావత్ బాలు అనారోగ్యంతో మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆయన ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. గామ కాంగ్రెస్ అధ్యక్షులు బాదావత్ రాజేందర్, మాజీ సర్పంచ్ భద్రునాయక్, మేగ్యా, బాపునగర్ బసన్న, వెంకన్న, లింగం వీరన్న, భద్రు, హస్మ రాజేందర్, లింగం బాలు, దస్రు, రాజు, రాజమోహన్, వెంకటేష్, రాజ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సాధికారతే దేశాభివృద్ధికి పునాధి

### జెండర్ స్పెషలిస్టు రమాదేవి

*నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త*



బాలికల సాధికారతే దేశాభివృద్ధికి పునాదని జెండర్ స్పెషలిస్టు రమాదేవి అన్నారు. మంగళవారం జడ్పిహెచ్ఎస్ గురిజాల పాఠశాలలో బేటీ బచావో, బేటి పడావో పథకం అవగాహన కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు పిఆర్‌పి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి విచ్చేసిన జెండర్ స్పెషాలిస్టు రమాదేవి మాట్లాడుతూ బేటీ బచావో బేటి పడావో పథకం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆడపిల్లలు పట్టుదలతో చదువుకుంటే బాలికలు చదువు ద్వారా సమాన అవకాశాలు పొందవచ్చని చదువు ద్వారానే బాలిక సాధికారిక సాధ్యమవుతుందని వివరించారు. మొబైల్ ఫోన్లు సోషల్ మీడియా దుష్ప్రభావాలకు లోను కావద్దని లొకి పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకొని ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ చంద్రశేఖర్, కే.చంద్రకళ, ఏ.నాగరాణి, ఎండి.రాయబోస్, వీ.రవికుమార్, బీ.రవీందర్, బి.రమేష్, ఎం.రాజేష్, సిహెచ్ సంతోష్, డి.రమేష్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు అందించిన డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్

*నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త*



కరీంనగర్‌లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడా టోర్నమెంట్‌లో పాల్గొంటున్న వరంగల్ జిల్లా ఫుట్‌బాల్ పోలీస్ టీమ్‌కు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, వాకర్స్ ఇంటర్నేషనల్ 303 ఎలెక్ట్ గవర్నర్, ప్రొఫేసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్ఆర్ యూనివర్సిటీ డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ క్రీడా జెర్సిలు అందజేసి టోర్నమెంట్‌లో పాల్గొంటున్న పోలీస్ క్రీడాకారులను అభినందించి, రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, వరంగల్ జిల్లా జట్టు ప్రథమ స్థానం గెలుపొందాలని అలాగే జాతీయ స్థాయిలో కూడా పాల్గొని మంచి ప్రదర్శన కనబరిచి టోర్నమెంట్‌లో విజేతలుగా నిలువాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఏవీపీ తడక కుమారస్వామిగౌడ్, ఎంజీఎఫ్ అధ్యక్షులు బాల్నె శరత్‌బాబు, ప్రధాన కార్యదర్శి బూర రాంచందర్, సహాయ కార్యదర్శి శోభ, ఎంజీఎఫ్ క్లబ్ తరుపున క్రీడా దుస్తులు అందజేశారు.




# ప్రజల భావోద్వేగాలతో ఆడుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం

## కాటారం బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్

*కాటారం, జనవరి 28, ప్రభాతవార్త*

బీజేపీ కాటారం మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ఈ నెల 26 న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు పథకాలు మండలంలోని అన్ని గ్రామాలలో అమలు చేయాలనీ రైతు భరోసా నిధులు అప్పుడు ఇస్తాం,రేపు వేస్తాము అన్ని కాలయాపన చెసి రైతుల భావోద్వేగాలతో ఆడుకుంటున్నారని, రైతులతో ఆటలు ఆడితే మీకు పుట్టగతులు ఉండవని, అలాగే మండలంలో అప్లై చేసిన పేదలందరికి రేషన్ కార్డులు మంజూరు



చేయాలని , అలాగే ప్రధాన మంత్రి అవాజ్ యోజన ద్వారా మంజూరు అయినా ఇండ్లకు ఇందిరమ్మ ఇల్లు అన్ని పెట్టకుండా ప్రధాన మంత్రి అవాజ్ యోజన ద్వారానే కేటాయించాలని కాటారం మండలంలో అర్హులైన పేదవాళ్ల కి ఇల్లు మంజూరు చేయాలని ఇందిరమ్మ కమిటీ పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలకే ఇల్లు కేటాయిస్తే ఖచ్చితంగా ప్రజలు తిరగపడతారని, గ్రామ పంచాయితీ ఎన్నికలలో లబ్ది కోసమే సంక్షేమ పథకాల అమలు తేదీ మార్చి 31 అని అన్నారని, రైతులకు ఇస్తాను అని చెప్పిన రూ.500 బోనస్, రూ.2 లక్షల రూపాయల రుణమాఫీని రైతుల ఖాతాలో జామ చేయాలని లేని పక్షం లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఫిల్మ్ సెన్సర్ బోర్డు మెంబెర్ దుర్గం తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, సీనియర్ నాయకులు ఆత్మకూరి స్వామి యాదవ్, బొంతల రవీందర్ ముదిరాజ్ , వివిధ గ్రామాల అధ్యక్షులు ఐలి తిరుపతి పటేల్, గుండా మల్లారెడ్డి, ఇంజమూరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరు ఎస్ఐ నరేష్ వినూత్న ఆలోచన

## మండల సరిహద్దు రహదారులపై సోలార్ సిసి కెమెరాలు

*మల్హర్ రావు, జనవరి 28, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల పరిధిలోని సరిహద్దు గ్రామాలలోనికి ప్రవేశించే ప్రతి ఒక్క వాహనం మరియు వ్యక్తుల కదలికలపై పూర్తి సమాచారం తెలిసే విధంగా కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మండల కేంద్రమైన తాడిచర్ల మానేరు వంతెన మరియు తాడిచర్ల ప్రధాన కూడలిలలో సోలార్ తో పని చేసే నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. తద్వారా భూపాలపల్లి మరియు పెద్దపల్లి జిల్లాల సరిహద్దుతోపాటు స్థానికంగా ఉపరితల బొగ్గు గనుల నుండి బొగ్గు రవాణా చేసే లారీలపై పూర్తి పర్యవేక్షణ ఉంటుందని ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా అడవి మార్గంలో భూపాలపల్లికి వెళ్లే రహదారి లో కిషన్ రావు పల్లె గ్రామంలో రెండు, మంథని కాటారం రహదారి పై పీవీ నగర్ లో రెండు, ఇప్పలపల్లి గ్రామం వద్ద రెండు చొప్పున మొత్తం పది సోలార్ తో నడిచే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కొయ్యూరు పోలీస్ స్టేషన్ లోని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. దీనితో ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు నేర పరిశోధనలో సీసీ కెమెరాలు కీలకంగా మారనున్నాయని ఎస్ఐ తెలిపారు.

# ఏ.ఎమ్.ఆర్ లో ధ్యాన కేంద్రం ప్రారంభం

## యోగాతో మానసిక ఆరోగ్యం

## ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి

*మల్హర్ రావు, జనవరి 28, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఉపరితల బొగ్గు గనులు నిర్వహిస్తున్న ఏ ఎమ్ ఆర్ సంస్థలో మంగళవారం ధ్యాన కేంద్రాన్ని ప్రాజెక్టు హెడ్ ఏ.ప్రభాకర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ శారీరక, మానసిక మరియు భావోద్వేగ శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో యోగా శిబిరాన్ని హైదరాబాద్ హాట్ ఫుల్ నెస్ సంస్థ మరియు శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో టి.వేంకట రమణ యోగా టీచర్ ఆధ్వర్యంలో ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమం నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమాన్ని సంస్థ ఉద్యోగులు కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన ఈ ధ్యాన శిబిరాన్ని అనుభవజ్ఞులైన బోధకులు నిర్వహిస్తారని,వారు వివిధ యోగా భంగిమలు, శ్వాస పద్ధతులు మరియు ధ్యాన అభ్యాసాల ద్వారా మార్గనిర్దేశం చేస్తారని ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ టి.శ్రీధర్, సీనియర్ జనరల్ మేనేజర్ కె ఎస్ ఎన్ మూర్తి, జి. శ్రీనివాస్, మేనేజర్ కె. సురేష్ బాబు,ఎస్ఓ కె .రవి కుమార్ , డీజీఎం హెచ్ ఆర్ పాల్గొన్నారు.

# అక్రమంగా నిలువచేసిన ఇసుక డంపులు సీజ్

*గార్ల, జనవరి28 ప్రభాతవార్త:*

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తోడి నిలువ చేసిన ఇసుక డంపులను సీజ్చేసినట్లు ఆర్ఐ స్వప్న తెలిపారు. మండల పరిధి రాంపురం గ్రామసమీపంలో ఇసుకను నిలువ చేస్తున్నట్లు గ్రామస్తులు అందించిన నమ్మదగిన సమాచారం మేరకు రెవిన్యూ అధికారులు, పోలీస్సిబ్బందితో సందర్శించగా సుమారు 40 ట్రాక్టర్లకు సరిపడ ఇసుకను అక్రమంగా నిలువ చేసి ఉందని, ఇసుక నిల్వలను సీజ్ చేసినట్లు ఆమే పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్సిబ్బంది తిరుమలరావు, వి.రాము, తదితరులున్నారు.

# ఆదమరిస్తే అంతే సంగతి

## ప్రమాదకరంగా అంతర్గత రోడ్లు

*మల్హర్ రావు, జనవరి 28, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని అంతర్గత రోడ్లు ప్రమాదాలకు, అపరిశుభ్రతకు కేంద్రంగా తయారవుతున్నాయి. తాడిచర్ల ప్రధాన కూడలి నుండి మేనంపల్లి, వెలమల పల్లె కు వెళ్లేదారిలో రోడ్డు పక్కన ఉన్న తుమ్మ చెట్లు పెరిగి రోడ్డు పైకి వస్తున్నాయి. మేనం పల్లెకు వెళ్లే దారిలో మొరికి వేసిన సిమెంట్ పైపు సగానికి పైగా పగిలి అత్యంత ప్రమాదకరంగా ఉంది. దీంతో వాహనదారులకు, పాదాచారులకు తీవ్ర ప్రమాదకరంగా తయారైంది. ముఖ్యంగా రాత్రిపూట గమనించకుండా వెళితే పెను ప్రమాదం తప్పదని మేనం పల్లె వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రధాన రహదారిపై డ్రైనేజీ మురికి నీరు ప్రవహిస్తున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్ధం. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంతర్గత రోడ్లపై దృష్టి సాధించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంతో పేదలకు ఇండ్లు

*మల్హర్ రావు, జనవరి 28, ప్రభాతవార్త*

మండలంలోని నాచారం గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో హడావిడిగా 161 మంది లబ్ధిదారులకు ఏ అధికారి సంతకం లేకుండా ప్రొసీడింగ్ కాపీలు అందజేయడం విడ్డూరంగా ఉందని మండల బిజెపి అధ్యక్షుడు బండ శ్రీకాంత్ పటేల్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులైన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిర్మిస్తున్న ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్లు అని పేరు పెట్టడం సమంజసం కాదని ఆయన అన్నారు. ప్రతిష్టాత్మక నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలోని ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నారని లబ్ధిదారుల జాబితా అని చెప్పే జాబితాపై అధికారులకు ఎలాంటి స్పష్టత లేకపోవడంతో ప్రజలు అధికారుల చుట్టూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణ చేస్తున్నారని శ్రీకాంత్ అన్నారు. గ్రామసభలో అందజేసిన ప్రొసీడింగ్ కాపీలో కలెక్టర్ గానీ మరి ఏ ఇతర అధికారి సంతకం కూడా లేకుండా ఇవ్వడం జరిగిందని, చిన్న గ్రామం అయిన నాచారం లో 161 మందికి ఇండ్లు ఇస్తే మరి అంతకంటే పెద్ద గ్రామాలైన పెద్దతుండ్ల ,తాడిచెర్ల ,మల్లారం, రుద్రారం వంటి పెద్ద గ్రామాలలో ఎన్ని ఇండ్లు ఇస్తారో అధికార పార్టీ నాయకులు ప్రజలకు జవాబు చెప్పాలని అదేవిధంగా మొదటి విడతలో మంథని నియోజకవర్గంలోని పది మండలాలకు కలిపి 3500 ఇండ్లు ప్రభుత్వం ఇస్తుందని చెప్పిన స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి 3500 ఇండ్లను 10 మండలాలలోని అన్ని గ్రామాలకు ఏ విధంగా పంచుతారో స్పష్టత ఇవ్వకుండా ప్రజలను అయోమయానికి గురి చూస్తున్నారని ఆరోపించారు.త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను తప్పుదారి పట్టించి ఓట్లు వేయించుకొని సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జడ్పిటిసి లు గా గెలవాలనే మీ మోసాన్ని త్వరలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన తిరిగి మీ మోసాన్ని తిప్పికొడతామని బండ శ్రీకాంత్ తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలతో వికృత క్రీడా ప్రదర్శిస్తుంది

## బిజెపి మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణచందర్

*మహాముత్తారం, జనవరి 28, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలతో వికృత క్రీడ ప్రదర్శించుతుందని మహాముత్తారం మండల బీజేపీ అధ్యక్షులు మేడిపల్లి పూర్ణచందర్ విమర్శించారు.26న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం రోజు రాత్రి 12గంటలకు రైతు భరోసా ప్రతి ఎకరానికి అందిస్తామని హామీలు ఇచ్చి ఒక బూటకపు నాటకాన్ని ప్రభుత్వం ఆడుతుందని, ప్రజలకు కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందని అన్నారు.ముఖ్యంగా మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మహాముత్తారం మండల కేంద్రంలో 24 గ్రామ పంచాయితీలు ఉన్నాయన్నారు. అందులో ఒక గ్రామ పంచాయితీని మాత్రమే పైలట్ ప్రాజెక్ట్ కింద సెలెక్ట్ చేసి ఆ ఒక్క ఊరికే సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. ఇప్పుడు మిగతా 23 గ్రామ పంచాయతీల పరిస్థితి ఏంటని మంత్రి శ్రీధర్ బాబును ప్రశ్నిస్తునట్లు పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ఒక్క ఊర్లో ఇచ్చేది కేవలం 20 నుండి 25 ఇండ్ల వరకు ఇస్తారని, ఏ ఉద్దేశ్యంతో ప్రజలను మభ్య పెట్టి దాదాపు ఊర్లో 250300 అప్లికేషన్లు పెడితే అందరికి వచ్చిందని అబద్ధాలు చెబూతు, ప్రజలను వాళ్ళ మనోభావాలతో ఆడుకుంటున్నారని అన్నారని, ఇంత కన్నా సిగ్గు చేటు పని మరొకటి ఉండదని అన్నారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయని అబద్ధపు ప్రభుత్వం తప్పు ఒప్పుకొని ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ పార్టీ పక్షాన శ్రీధర్ బాబుని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. స్థానిక ఎన్నికల్లో గెలవడానికి ఇంతకు దిగజారి రాజకీయ విలువలు లేకుండా రాజకీయాలు చేయడం నిజంగా దురదృష్టమన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.

# కుల దురాహంకారంతో హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి

## ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్

*కాటారం, జనవరి 28, ప్రభాతవార్త*



కులాంతర వివాహం చేసుకున్నాడని రాళ్లతో కొట్టి ఉరివేసి చంపేసిన ఘటన సూర్యాపేటలో కుల దురహంకారంతో దారుణ హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేస్తున్నట్లు మంగళవారం కాటారంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ ప్రకటనలో తెలిపారు. సూర్యపేటలోని మామిళ్ల గడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ అనే దళిత యువకుడిని బండరాల్లతో కొట్టి అతి దారుణంగా హత్య చేశారని అన్నారు. జనగామ రహదారి నుంచి పిల్లలమర్రి వెళ్లే మూసి కెనాల్ కట్టపై మృతదేహాన్ని పడేశారన్నారు. మృతుడు ఆరు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడని, అమ్మాయి బిసి సామాజిక వర్గానికి చెందిన అమ్మాయి తండ్రి అన్న వాళ్ళ ఫ్రెండ్స్ తో హత్య చేయించారని మృతుడి భార్య ఆరోపిస్తోందన్నారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేస్తూ హత్య చేసిన నిందితులకు జాతీయ, రాష్ట్ర ఎస్సీ కమిషన్ హైకోర్టు ఈ కేసును సుమోటోగా తీసుకొని నిందితులకు ఉరిశిక్ష వేయాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు.

# గుప్పుమంటున్న గుడుంబా..

## గుట్టు చప్పుడు కాకుండా అమ్మకాలు

## పల్లెల నుంచి పట్టణాల దాక జోరుగా విక్రయాలు

## గుడుంబా మూలాలపై దృష్టి సారించని ఎక్సైజ్ శాఖ

(పరకాల ప్రభాతవార్త

పల్లెల్లో మళ్లీ గుడుంబా గుప్పుమంటోంది. కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉన్నా నాటుసారా తయారీ మళ్లీ పుంజుకుంది. గుడుంబా తయారీ దారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు. మద్యం ధరలు అధికంగా ఉండడంతో పేద, మధ్య తరగతి ప్రజలు నాటుసారా వైపు మల్లుతున్నారు. గుడుంబాను నిరోధించాల్సి న సంబంధిత ఎక్సై జ్ అధికారులు మూలాలపై దృష్టిపెట్టకుండా అడపాదడపా దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. గతంలో గుడుంబా తయారు చేసేవాళ్లకు గత ప్రభుత్వం పునరావాసం కల్పిస్తూ పలు పథకాలను అమలు చేసింది. అయినప్పటికీ కొందరు గుడుంబా కాయడమే వృత్తిగా పెట్టుకుని పల్లెల్లో జోరుగా దందాను సాగిస్తున్నారు. గుడుంబా కేవలం పల్లెలకే పరిమితం కాకుండా ఇప్పుడు పట్టణాలకు సైతం పాకింది. గతంలో ఎక్సైజ్, పోలీస్ అధికారులు గుడుంబా స్థావరాలపై దాడులు చేసి గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.జోరుగా నాటుసారా తయారీపరకాల డివిజన్ లో నాటుసారా తయారీ జోరందుకుంది. మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు తక్కువ ధరల్లో లభించే గుడుంబా వైపు మరులుతున్నారు. దీంతో పల్లెలతో పాటు పట్టణాల్లోనూ సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో సారా విచ్చలవిడిగా తయారవుతోంది. గుట్టుచప్పుడు కాకుండా ప్లాస్టిక్ కవర్లలో నింపి రవాణా చేస్తున్నారు. శాయంపేట, గీసుకొండ మండలంలోని గ్రామాల్లో గుడుంబా తయారీ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ద్విచక్రవాహనాలపై ఇతర గ్రామాలు, పట్టణాలకు సరఫరా చేస్తున్నారు. కొందరు సారా తయారీనే వృత్తిగా మలుచుకొని పెద్దఎత్తున తయారుచేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో గుడుంబా తయారీ పెద్దఎత్తున సాగేది. అప్పట్లో గత ప్రభుత్వం తయారీకి అడ్డుకట్ట వేయడానికి బెల్లం తయారీని నిషేధించింది. దీంతో పాటు సారా తయారీకి అలవాటు పడిన కుటుంబాలకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించారు. అనంతరం వారు సారా తయారీ మానుకునేలా చర్యలు తీసుకున్నారు.

అయితే ఇటీవల కాలంలో తిరిగి సారా గుప్పు మంటోంది. కొందరు తమ కోసం ఇప్పపువ్వుతో మేలి రకం సారా తయారు చేసుకుని తాగుతుండగా మరికొందరు ఇప్పపువ్వుతో పాటు బెల్లం, కుళ్లిన అరటిపండ్లు, ఇతర మత్తు పదార్థాలతో గుడుంబా తయారు చేసి దందా సాగిస్తున్నారు.మందుబాబులు నాటుసారా వైపు... పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన కొందరు మత్తు కోసం సారాకు అలవాటు పడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మద్యం తాగాలంటే వందల రూపాయలు వెచించాల్సి వస్తోంది. క్వాటర్ మద్యం కోనాలన్నా రూ.200 లకు పైగానే ఖర్చవుతోంది. ఇలాంటి సమయంలో తక్కువ ధరల్లో దొరుకుతున్న గుడుంబా తాగేందుకు మందుబాబులు నాటుసారా వైపు చూస్తున్నారు. పేదలు, కూలీలు గుడుంబా ఎక్కువగా తాగుతున్నట్లు తెలుస్తోంది. గుడుంబాపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువు... నిషేధిత గుడుంబాపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టలేకపోతుందనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా నాటుసారా తయారు చేసే మూలాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించకపోవడంతో విచ్చలవిడిగా నాటుసారా తయారవుతుందనే వాదన వినిపిస్తోంది. సారా అమ్మకాలు ఆగాలంటే తయారీ మూలాలపై దృష్టి సారించాల్సి న అవసరం ఉంది. గుట్టుగా తయారీ చేస్తూ వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు గ్రామాల పై దాడులు నిర్వహించి సారా అమ్మకాలపై వెతుకుతున్నారు. మూలాలను వెతకకుండా ఎక్కడో ఒకచోట దాడులు నిర్వహిస్తున్నారు. సారా ఎక్కడ తయారు చేస్తున్నారో గుర్తించి పక్కా వ్యూహంతో దాడులు చేస్తే అసలు నిందితులు దొరికే అవకాశం ఉంది.



# కూలీలకు, గూడ్స్,ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతలపై అవగాహన.ఎస్సై జక్కుల పరమేష్.

శాయంపేట,జనవరి 28 , ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై జక్కుల పరమేష్ అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని కూడలిలో మంగళవారం కూలీలకి, గూడ్స్ ఆటోడ్రైవర్లకి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని అన్నారు. ప్రైవేటు వాహనాలలో కూలీలు పనుల కోసం వెళ్లి, తిరిగి వస్తున్న క్రమంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. కూలి పని కోసం దూరప్రాంతాలకు వెళ్లకుండా, గ్రామాలలోనే పనులు చూసుకోవాలని కూలీలకి సూచించారు. ఆటో డ్రైవర్లకి రోడ్డు భద్రతపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనాన్ని వేగంగా నడపద్దని, మద్యం సేవించి వాహనం నడపద్దని, సిగ్నల్స్ పాయింట్ దగ్గర సమయపాలన పాటించాలని డ్రైవర్లకు సూచించారు. ప్రైవేటు వాహనాలలో ప్రయాణాలు చేయవద్దని, ఒకవేళ చేసిన రోడ్డు జాగ్రత్తలు పాటిస్తూ, కూలీలు సురక్షితంగా గమ్యం చేరుకోవాలని కోరారు . ప్రజల క్షేమమే.. పోలీసుల లక్ష్యం, ద్యేయమని ఎస్సై పేర్కొన్నారు.



# బి సి ఇంటలెక్చువల్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ గా డాక్టర్ కొంగ వీరస్వామి

జనవరి 28, ప్రభాతవార్త బాలసముద్రం :

బి.సి ఇంటలెక్చువల్స్ ఫోరం వరంగల్ ఉమ్మడి జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ గా హనుమకొండకు చెందిన డాక్టర్ కొంగ వీరస్వామిని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ టి. చిరంజీవులు నియామక పత్రాన్ని అందించారు. మంగళవారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో వీరాస్వామితో పాటు వివిధ రంగాలకు చెందిన వారిని కో ఆర్డినేటర్లుగా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ చిరంజీవులు మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 77 ఏండ్లు అయినా 60 శాతం పైగా ఉన్న బి.సి లు అభివృద్ధికి నోచుకోలేని దుస్థితిలో జరుగుతున్న బి.సి ఉద్యమాలకు దిశ దశ చూపెట్టడానికి బి.సి సమాజం నుండి ఎదిగిన ఇంటలెక్చువల్స్ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 100 కు పైగా ఉన్న బి.సి కుల, ప్రజా సంఘాలను ఒకే కూటమిగా ఏర్పాటు చేయడానికి బి.సి ఇంటలెక్చువల్స్ ఫోరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. చీఫ్ కోఆర్డినేటర్ గా నియమితులైన డాక్టర్ కొంగ వీరస్వామి మాట్లాడుతూ సామాజిక ఉద్యమాల్లో గత 30 ఏండ్లుగా కొనసాగుతున్న నాపై నమ్మకంతో ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ గా నియమించిన చిరంజీవులు, నా నియామకానికి సహకరించిన రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నాతో పాటు నియమింపబడిన కోఆర్డినేటర్లు డాక్టర్ సి హెచ్ రాములు, డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, డాక్టర్ కొణతం కృష్ణ, డాక్టర్ సూత్రపు అనిల్, డాక్టర్ చంద మల్లయ్య, డాక్టర్ కె సూర్య కిరణ్, మండల పరుషరాములు, న్యాయవాది రాచకొండ ప్రవీణ్, ధర్మపురి రాజగోవింద్, కొలిపాక ప్రకాష్, పెండెల సంపత్ లతో కలిసి బి.సి ఉద్యకారులతో పాటు సామాన్య ప్రజలను చైతన్యం చేయడంలో కీలకపాత్ర పోషిస్తామని అన్నారు. బి.సి సమాజ తాత్కాలిక సమస్యలపై పోరాటం చేస్తూనే అంతిమ లక్ష్యమైన రాజ్యాధికారం కోసం ముందుకు సాగుతామని అన్నారు. స్థానిక సంస్థల్లో బి.సి లు అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేదుకు ఇంటలెక్చువల్స్ ఫోరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చామకూర రాజు, అశోక్ గౌడ్, డాక్టర్ అవ్వారు వేణు కుమార్, న్యాయవాది కొమరయ్య యాదవ్ పాల్గొన్నారు.






# సిఎం రేవంత్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు

హసన్ పర్తి, జనవరి 28,ప్రభాటవార్త.

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో మంగళవారం వరంగల్ ఉమ్మడి జిల్లా శాసనసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర



ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, విదేశీ పర్యటన ముగించుకొని భారీ పెట్టుబడులతో హైదరాబాద్ విచ్చేసిన శుభ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛము ఇచ్చారు.సీఎం ను కలసినవారిలో ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రనాయక్, సహచర శాసనసభ్యులు, కె ఆర్.నాగరాజు,కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్యలు ఉన్నారు.

# హామీలు నెరవేర్చకపోతే ప్రభుత్వం మెడలు వంచుతాం.

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్.

శాయంపేట, జనవరి 28, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రభుత్వం మెడలు వంచుతామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్ అన్నారు. మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిరికొండ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి పైలట్ ప్రాజెక్టు కింద మండలానికి ఒకే గ్రామాన్ని ఎంచుకొని లబ్ధిదారులను ప్రకటించడం సరికాదన్నారు. ప్రజల ఓట్లతో గద్దెనెక్కి ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శ్వాస ఉన్నంతవరకు ప్రజా సమస్యల పైన పార్టీ తరఫున పోరాటం చేస్తామని, ప్రజలే మాకున్న ఆస్తి అని అన్నారు.ప్రజా ఉద్యమాలతోనే ప్రజల పక్షాన గత 24 ఏళ్లుగా ఉద్యమిస్తున్నామని వెల్లడించారు. నియోజకవర్గం ప్రజా సమస్యల పైన పోరాటమే తప్ప సంపాదన,ఆస్తుల మీద ధ్యాస లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పగ్గాలు చేపట్టి ఏడాది గడిచిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవ చేశారు. అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకత చూరగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పదవులు శాశ్వతం కాదని ప్రతిపక్షంలో ఉన్న ప్రజల పక్షాన పోరాటం చేస్తూ ప్రజల్ని చైతన్యపరచడంలో ముందు ఉంటామని అన్నారు. గడచిన పదేళ్లలో ఏనాడు ఏ పార్టీ నాయకుల మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఎక్కడైనా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు.ప్రజలకు మరింత చేరువై పనిచేసేందుకు వీలైనంత త్వరగా కార్యాచరణ రూపొందించి ప్రజల కోసం ఉద్యమాలు చేసేందుకు మండల డివిజన్ నాయకుల సలహాలు సూచనలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సింగారం గ్రామ అధ్యక్షుడు దూలం నాగరాజు, మారేపల్లి సుమన్, అరికిల్ల విజయ్, మాజీ ఎంపిటిసి బగ్గి రమేష్ ,పోతు రమణారెడ్డి పాల్గొన్నారు.



# మారేడుగొండ మరమ్మతు పనులు ప్రారంభం

బండుపై జంగల్ క్లియరెన్స్ ట్రీచ్నిసింగ్ పనులు ప్రారంభం
మిషనరీలు తెప్పించిన కాంట్రాక్టర్
పనులను పర్యవేక్షించిన డిఈ, ఏఈ లు



**ములుగు, జనవరి 28, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట శివారులో గల మారేడుగ్గొండ చెరువు మరమ్మతు పనులను కాంట్రాక్టర్ ప్రారంభించారు. గత రెండేళ్ల క్రితం కురిసిన అతి భారీ వర్షాల కారణంగా మారేడు కొండ చెరువు ఆరు చోట్ల చెరువు కట్ట తెగి గండ్లు పడ్డాయి. గత గడచిన కాలంలో మూడు పంటలు నష్టపోయిన ఆయకట్టు రైతులు మంత్రి సీతక్క దృష్టికి సమస్యను తీసుకెళ్లగా ఆమె కట్ట మరమ్మతు పనులకు గాను చొరవ చూపి రూపాయలు 2 కోట్ల 80 లక్షలు మంజూరు చేయించారు. నిధులు మంజూరు కాగా నీటిపారుదల శాఖ అధికారులు టెండర్ కాల్ ఫర్ చేయడంతో నెల్లూరు జిల్లాకు చెందిన శ్రీనివాస్ రెడ్డి



పనులను దక్కించుకున్నారు ఐబి అధికారులు అగ్రిమెంట్ సైతం పూర్తి చేయగా గత వారం రోజుల క్రితం మంత్రి సీతక్క చేతుల మీదుగా కట్ట మరమ్మతు పనులను ప్రారంభించారు. సదరు కాంట్రాక్టర్ మిషనరీస్ ను తీసుకువచ్చి మొదట మారేడు గుండా చెరువు కట్ట పై ఉన్న జంగల్ క్లియరెన్స్ జెసిబి తో చేశారు. అలాగే కట్టకు పడ్డ గండ్లను పూడ్చి వేసేందుకు మిషనరీలతో పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో కట్ట మరమ్మతు పనులను ములుగు నీటిపారుదల శాఖ డిఈ పాడి రవీందర్ రెడ్డి ఏఈ జయంతిలు మంగళవారం సైట్ వద్దకు వచ్చి పరిశీలించారు. కట్ట మరమ్మతు పనులను పక్కాగా చేపట్టాలి మారేడు గుండా చెరువు ఆయకట్టు రైతులు మారేడుగొండ చెరువు కట్ట మరమతు పనులను పకడ్బందీగా చేపట్టాలని ఆయకట్టు రైతులు అధికారులను కోరుతున్నారు. నిబంధనల మేరకు పనులను చేపట్టాలని పనులు నాణ్యతాయుతంగా జరిగేలా సంబంధిత అధికారులు చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పదవ తరగతిలో 100 ఉత్తీర్ణత కోసం కృషి చేయాలి

డిసిఇబి కార్యదర్శి సూర్యనారాయణ

**ములుగు, జనవరి 28, ప్రభాతవార్త :** మార్చిలో నిర్వహించబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలలో ములుగు జిల్లా విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలని డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ అన్నారు. ఉత్తమ ఫలితాల సాధన కోసం ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం ఒక గంట అదనంగా తరగతుల నిర్వహణ కోసం గతంలోనే ఉత్తర్వులు ఇచ్చామని, పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో మరింత ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులను చేయటం కోసం 40 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక డిసిఇబి ద్వారా తయారుచేసి ముద్రించి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగిందని వారు అన్నారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఈ 40 రోజుల ప్రత్యేక ప్రణాళికను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని, ఫిబ్రవరి 17వ తేదీ నుండి పూర్తి సిలబస్తో వార్షిక పరీక్ష మాదిరిలో గ్రాండ్ టెస్ట్ నిర్వహించబడుతుందని, మార్చి ఆరవ తేదీ నుండి ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించబడతాయని అన్నారు. కావున విద్యార్థులు 100 పాఠశాలకు హాజరు అయ్యేలా, పూర్తి సిలబస్ ను పునఃశ్చరణ చేసేలా ఉపాధ్యాయులు



తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని వారిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, ఉదయం వేళలో వేక్ అప్ కాల్స్ చేయాలని అన్నారు. ఉదయం సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులలో మరియు రోజువారి తరగతులలో విద్యార్థులకు సబ్జెక్టు ఉపాధ్యాయులు వారి వారి సబ్జెక్టులో పునఃశ్చరణ తరగతులు నిర్వహించి మాదిరి వార్షిక ప్రశ్నాపత్రాల పై విద్యార్థులకు అభ్యాసం చేయించాలని, 17 వ తేదీ నుండి నిర్వహించే గ్రాండ్ టెస్ట్ కు విద్యార్థులను సంసిద్ధులను చేయాలని అన్నారు.

## రోగులకు ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందించాలి

**ములుగు, జనవరి 28, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ఆదేశానుసారం ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాల్నయ సమావేశ మందిరంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్లేవల్ హెల్త్ ప్రొవైడర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలకు నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలను అందించేందుకు ఒక్కరోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ మరియు డాక్టర్ పవన్ కుమార్ లు మాట్లాడుతూ జాతీయ నాణ్యత ప్రమాణా లతో కూడిన వైద్య సేవలను ప్రజలకు అందించినట్లయితే గ్రామ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య కార్యకర్తల ద్వారా ఇచ్చే ఆరోగ్య కార్యక్రమాలు మరియు సేవలు మెరుగుపడి వైద్య ఆరోగ్య శాఖపై నమ్మకం పెంపొందించే దిశగా శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. స్త్రీలకు గర్భిణీ స్త్రీలు,పిల్లలు, యుక్త వయస్సు వైద్య సేవలతోపాటు కుటుంబ సంక్షేమంలోని నియంత్రణలో పాటించాల్సి న తాత్కాలిక పద్ధతులు మరియు శాశ్వత పద్ధతులపై ,సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు మరియు రోగి హక్కులు భద్రత పై సమగ్ర శిక్షణను కల్పించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, శరత్,సంపత్, సురేష్ బాబు, మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



## వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రారంభమైన వేలంపాటలు

**చిల్పూర్, జనవరి 28 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలంకేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో 2025-26సంవత్సరానికి సిల్డ్ టెండర్ కంబహిరంగ వేలం పాటలను దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు చిందంవంశి, ఆలయ కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప్రసన్న పర్యవేక్షణలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన వేలంపాటలో అంగడిలో పశువుల క్రయవిక్రయాలకు, రహదారి రుసుమును, దుకాణం పన్నులు వసూలు చేసుకోను హక్కునకు పాలకుర్తికి చెందిన వీరమనేని హనుమంతు రూ.7.10లక్షలకు హెచ్చుపాట పాడి వేలం దక్కించుకోగా, సర్వే నెంబర్ 281,282,283లో గల 1.26గుంటల భూమి కౌలు చేసుకునే హక్కును చిల్పూర్ గ్రామానికిచెందిన గొల్లపల్లి వెంకటేశ్వర్లు రూ.8వేలకు హెచ్చుపాట పాడి దక్కించుకున్నట్లు తెలిపారు. కాగా, కొబ్బరికాయలు పూజాసామాగ్రి అమ్ముకొను హక్కు, గండదీపం వద్ద నూనె సేకరించుకొను హక్కు, కొబ్బరి ముక్కలు పోగుచేసుకున్న హక్కు, తలనీలాలు పోగు చేసుకునే హక్కు కు సంబంధించిన వేలంపాటలను ఫిబ్రవరి 6వ తేదీ(గురువారం)కు వాయిదా వేయడమైనది అని ప్రకటన ద్వారా తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్త మండలి సభ్యులు గణగోని రమేష్, వెంకటేశ్వర్లు, మోతెమహేష్, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, అర్చకులు బి.రవీందర్‌శర్మ సౌమిత్రి శ్రీ రంగాచార్యులు కృష్ణమాచార్యలు. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ములుగు వార్త

## విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయుల ఫోకస్

*ములుగు, జనవరి 28, ప్రభాతవార్త :*



వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఎందుకు పాఠశాలలకు రాలేదు తెలుసుకుంటున్న క్రమంలో మంగళవారం ముదురుకున్న రష్మిత అనే అమ్మాయికి కడుపునొప్పితో బాధపడుతుండగా ఉపాధ్యాయులు ఆమెను స్థానికంగా ఉన్న పల్లె దవఖానకు తీసుకెళ్లి ఏఎన్ఎం స్వర్ణలతతో వైద్య పరీక్షలు చేయించి మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ఆశా వర్కర్లు ఉన్నారు.

## ఈనెల 30న రామప్ప హుండీ లెక్కింపు

*ములుగు, జనవరి 28, ప్రభాతవార్త :*



ప్రపంచ ప్రఖ్యాతిగాంచి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం హుండీ లెక్కింపు ఈనెల 30న నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ తెలిపారు. ఆలయ ఇన్స్పెక్టర్ పూజారులు మండల అధికారుల సమక్షంలో నిర్వహించే ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో విద్యార్థులపై పట్టింపు కరువు

ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి దికొండ భరత్

**ములుగు, జనవరి 28, ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో మల్లంపల్లి సోషల్ హెల్పర్ పాఠశాలలో సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి దీకొండ భరత్ మాట్లాడుతూ మల్లంపల్లి పాఠశాలలోనే ప్రిన్సిపల్ నిర్లక్ష్యంగా ఉండటం వలన పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యాబోధన పూర్తిస్థాయిలో అందడం లేదని అన్నారు. ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం నిర్లక్ష్యం ఉండటంతో విద్యార్థులు రోడ్ల పైన ఫోన్లు పట్టుకొని తిరిగే పరిస్థితి ఉందన్నారు. అసలు ప్రిన్సిపాల్ ఏం చేస్తున్నాడు విద్యార్థులు బయట తిరుగుతుంటే అని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆ పాఠశాలలో పూర్తిస్థాయిలో బాత్రూంలో, ఫ్యాన్లు, భోజన సదుపాయం లేక విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారని వారి డిమాండ్ చేశారు. వెంటనే ఆ సమస్యను పరిష్కరించకపోతే విద్యార్థులు అంతా ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజకుమార్, డెన్నీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్‌గౌడ్

*బచ్చన్నపేట, జనవరి 28 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన యాపచెట్టు ఆగయ్య అనారోగ్యంతో సిద్దిపేట లోహిత్ సాయి ఆసుపత్రిలో చేరగా విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ ఆసుపత్రికీ వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా ఆగయ్య ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి భరోసా కల్పించి వైద్యఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో కలకుంట్ల స్వామి, కృష్ణ, పోశయ్య, నమిల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడారం పనుల్లో వేగం పెంచాలి

జంపన్నవాగు పనులు దారికి తెచ్చేదెలా
సాగు నీటి బృందంతో చర్చించి న కలెక్టర్
వాగు పొడవున కలియ దిరిగిన అధికారులు
ఈ పదిలో పనులు అందు బాటు లోకితేవాలి
భక్తుల రద్దీరోజు రోజుకు పెరిగెను
ఫిబ్రవరి3 లోపు పనులు పూర్తికావాలి..





**తాడ్వాయి ప్రభాతవార్త (28జనవరి)** మనిజాతర సమిపించింది.. పనుల్లోవేగం పెంచాలి, భక్తులరద్దీ బాగాపెరిగింది. జాతరపనులలో భక్తులు పుణ్యస్నాలు చేసెజంపన్నవాగు పనులు గాలి కొదిలినట్లుంది. మేడారం సమీపంలోని జంపన్నవాగును కలెక్టర్ దివాకర్ టి ఎస్ సాగునీటి అధికారుల బృందంతొ కలసి మంగళవారం సందర్శించారు. మొదటగా కొత్తూరు కాజువె సమీపంలొ రెడ్డిగూడెం వైపునుంచి పడిగాపురం వెల్లె పొడైన వెల్లెరోడ్డును పరశీలించారు. చింతలక్రాస్ నుంచి నేరుగా ఈరోడ్డు నుంచె జంపన్నవాగులొ స్నానాలకు వస్తారు, అనితెలిపారు .వాగులొనె కాజువెవద్ద భక్తులు బాగా నిలుస్తారని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జంపవాగులొ ఇసుకచదును చేయాల్సి ఉంది. బావుల్లొపూడిక తీసిమోటర్లు వేసినీటిని పైపుల ద్వార నల్లాలకు సరఫరాచేసె విధంగా రూపొందించాలని చెప్పారు. వాగుపొడవున బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ నల్లాలు అమర్చాలని, ఇవన్నిపనులు పదిరోజులకు ముందుగానె అందుబాటులోకి రావలసి ఉంది. ఏవిదంగా చేద్దామనేది అంథర్మదనంలొ పడ్డారు. నార్లాపురం చింత లల్ క్రాస్ ను సందర్సించి పరశీలించారు. భక్తులకు అనుగునంగా పనులు ఉండాలె ఏమిచేస్తరొ అనికలెక్టర్ అధికారుల నిర్లక్షంపై అసంతృప్తిని వ్యక్తంచేశారు. మినిమేడారంకు ముందస్తు గానే భక్తులు వచ్చిమొక్కులు సమర్పించు కుంటున్నారు.గతంలొ కూడ ఇదేవిదంగా ముందస్తు మొక్కులకోసం భక్తులరద్దీతొ మేడారం కిటకిట లాడింది. సౌకర్యాలను ముందుగానె అందుబాటులోకి తేవాల్సి ఉంటుందని పదేపదే సమీక్షలొ ఆదేశించినా నిర్లక్షాన్ని వీడలేదని ఆగ్రాహం వ్యక్తంచేశారు. ఇప్పిటికైనా పనులు ప్రారంబించ మనిఆదేశించారు. జాతర పనులు జంపన్నవాగు పనులతొ ముడిపడి ఉన్నాయన్నారు. ఈపనులు కార్యరూపం దాల్చాలని కలెక్టర్ సూచించారు .ఈకార్యక్రమంలొ సాగునీటి అధికారులు, పి ఆర్ అధికారులు, తాడ్వాయి డి టి సురేష్ తదితరులు ఎండొమెంట్ సిబ్బంది బొప్పసమ్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

## సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు

నెక్కొండ, జనవరి 28, ప్రభాతవార్త



నెక్కొండ మండలంలోని 39 గ్రామపంచాయతీలుండగా ఇందులో కేవలం ఒక్క గ్రామానికి చెందిన రైతులకు రైతు భరోసా ఇచ్చి సంబురాలు చేసుకోవడం సిగ్గు చేటని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంగని సూరయ్య విమర్శించారు. మండలంలో మొత్తం 15235 మంది రైతులు, కానీ రైతు భరోసా ఇచ్చింది కేవలం 452 మందికి ఇచ్చారు. మండలానికి 14 కోట్ల 88లక్షల 52వేలు నిధులు విడుదల చేయాల్సి ఉండగా 41లక్షల రూపాయలు మాత్రమే నిధులు విడుదల చేశారు. ఇంకా రావాల్సిన నిధులు 14 కోట్ల 47లక్షల 52వేలు, 24808 ఎకరాలకు 684 ఎకరకాలకే రైతు భరోసా ఇచ్చారని మండిపడ్డారు. రానున్న రోజుల్లో రైతు భరోసాకు ఎగనామం పెట్టడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు. అంతే కాకుండా ఎన్నికల్లో ఎకరానికి 17500 ఇస్తామని హామి ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి 12వేలు ఇస్తామని కానీ, నేడు 6వేలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. మిగతా రైతుల పరిస్థితి ఏంటో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే దొంతి చిత్రపటానికి పూలాభిషేకం

నెక్కొండ, జనవరి 28, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళ్తూ ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా నూతనంగా ప్రారంభించిన నాలుగు ప్రభుత్వ పథకాలను అందించుటకు గాను ఇందిరమ్మ మోడల్ విలేజ్‌గా నెక్కొండ మండలంలోని బొల్లికొండ గ్రామాన్ని ఎంపిక చేసి మా గ్రామానికి అండగా నిలిచిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి బొల్లికొండ గ్రామం తరుపున మాజీ సర్పంచ్ బానోతు శ్రీధర్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు చంద్రునాయక్‌లు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోతు వెంకన్న, డప్పు వెంకన్న, కాసోజు బీష్మాచారి, బానోతు నెహ్రూ, గోపి, యాకు, మాలోతు వెంకన్న, హీరామన్, మహిళా నాయకురాల్లు బట్టు దివ్య, బానోతు ఈరమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు బానోతు సంతోష్, సురేష్, శ్రీణు, మసూరి తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద భాధితుడికి సాయం

గూడూరు, జనవరి 28, ప్రభాతవార్త



మండలంలోని మట్టెవాడ గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పెంకుటిల్లు దగ్ధమైపోయిన బిజ్జ సత్యనారాయణకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సాయమందించారు. ఈమేరకు ఆ సంస్థవారు అందజేసిన తాటిపత్రి, బ్లాంకెట్స్, వంట సామాగ్రి, కొన్ని నిత్యావసర వస్తువులను మంగళవారం ఆ గ్రామానికి చెందిన పలువురు సత్యనారాయణను కలిసి ఆయనకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, బిజ్జ పొట్టయ్య, బిజ్జ నర్సయ్య, సాగర్‌రావు, వీరస్వామి, సురేందర్, నరసింహారావు, ఎం వెంకన్న, పాపారావు, సంస్థ జిల్లా కోఆర్డినేటర్ పెనుక ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

కేసముద్రం, జనవరి 28, ప్రభాతవార్త



విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో చదివి ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి కోరారు. మండలంలోని పెనుగొండ హైస్కూల్‌ను మంగళవారం ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న స్పెషల్ టెస్టు తీరును పరిశీలించి పలు సూచనలు చేసారు. ఎస్ఎస్‌సి విద్యార్థులకు ఇప్పటికే స్టడీ మెటీరియల్ అందించడం జరిగిందని, మరింత మెరుగైన అభ్యసన కొరకు ఇంగ్లీష్ ఐపాస్‌ను కూడా అందిస్తామని అన్నారు. విద్యార్థులందరు స్పెషల్ టెస్టులకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. అనంతరం పాఠశాల తరగతి గదులను పరిశీలించిన డిఇఓ తరగతుల నిర్వహణకు సంబంధించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మీఓ యాదగిరి, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ



**గోవిందరావుపేట ప్రభాతవార్తన** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు, మంగళవారం నాడు మండలంలోని కర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండెకట్ల బాలరాజు నాన్నమ్మ పెండేకట్ల సమ్మక్క గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ గ్రామ శాఖ నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అన్నివేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, ఈక జగ్గారావు, తుమ్మల శివ, రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గణితశాస్త్రంపై నైపుణ్య శిక్షణ

బచ్చన్నపేట, జనవరి 28 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలోని పదవతరగతి విద్యార్థినీ విద్యార్థులకు 10జి.పి.ఏ. సాధనలో భాగంగా మండలంలోని 10జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి ప్రతిభావంతులైన 40మంది విద్యార్థులకు గణిత శాస్త్రంలో మెలకువలు గణిత శాస్త్ర నిపుణులు విష్ణుకుమార్ బోధించారు. ఈ కార్యక్రమానికి కల్నల్ డా.సి.నరేందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ 10 జి.పి.ఎ.సాధించిన విద్యార్థులకు పదివేలరూపాయలు బహుమతిగా అందిస్తానని అదేవిధంగా ఎడ్యుకేషనల్ టూర్ కూడా తీసుకెళ్తానని విద్యార్థు లను ఉత్తేజవంతులుగా చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు గొట్టె కనకయ్య, గట్టు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## భర్త చేతిలో గాయపడిన భార్య మృతి

**కేసముద్రం, జనవరి 28, ప్రభాతవార్త** క్షణికావేషంలో భర్త కర్రతో, కత్తితో చేసిన దాడిలో గాయపడిన భార్య చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కేసముద్రం మండలంలో జరిగింది. ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వెంకటగిరి గ్రామానికి చెందిన వాంకుడోతు రఘు గత కొన్ని రోజులుగా తన భార్య సుగుణపై అనుమానంతో ప్రతి నిత్యం గొడవలు పడుతుండేవాడు. ఇదే క్రమంలో ఈ నెల 25న కూడా భార్యతో గొడవపడిన రఘు క్షణికావేశంలో ఆమె తలపై కర్రతో కొట్టడమే కాకుండా కూరగాయలు కోసుకునే కత్తితో ఆమె కడుపులో పొడిచాడని, దీంతో తీవ్రంగా గాయపడిన సుగుణను వరంగల్ ఎంజిఎంకు చికిత్సకై తరలించారని ఎస్ఐ తెలిపారు. అక్కడ చికిత్స పొందుతూ సుగుణ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి గూడూరు మండలంలోని చిన్నఎల్లాపురం గ్రామానికి చెందిన కుణుసోత్ హట్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని, మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారని ఎస్ఐ తెలిపారు.

# విధులకు హాజరుకానివారిపై శాఖాపరమైన చర్యలుతప్పవు

## - పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి
## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరుకాని వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హెచ్చరించారు. మంగళవారం జిల్లాలోని దేవరుప్పుల మండలంలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్‌లను తనిఖీ చేసి, అకౌంటెంట్ హరిత, స్వీపర్ మమత హాజరు విషయంలో కొంత అసంతృప్తితో ఆగ్రహం వ్యక్తంచేశారు. నెలలో ఎక్కువ రోజులు సెలవు పెట్టకూడదని, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరుకాని వారిపై శాఖాపరమైన కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతిరోజూ సమయపాలన పాటిస్తూ బడికి హాజరు కావాలని ఆదేశించారు. తద్వారా విద్యార్థులు సైతం నిత్యం పాఠశాలకు వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు.అలాగే వంట సరుకులను నిల్వ చేసే గదిలోని ధాన్యం బస్తాల తూకాన్ని పరిశీలించారు. పప్పులు, వంట నూనె, కూరగాయలు, ఆకుకూరలు, కోడిగుడ్లు, వేరుశనగలు, రవ్వ, తదితర వాటన్నిటి నాణ్యతను క్షుణ్ణంగా పర్యవేక్షించి, ఆహారప్యాకెట్‌ల గడువు తేదీని సరిచూసుకోవాలని సిబ్బందికి సూచించారు.అదే విధంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. ప్రతి సబ్జెక్టులోని వారిఅభ్యాసన సామర్థ్యాలను పరీక్షించి, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని మరింతగా పెంచారు.గత సంవత్సరం పదిలో వంద శాతం ఫలితాలు వచ్చాయని, ఈ ఏడుకూడా అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వచ్చే పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, ప్రతి ఒక్కరూ 10జీపీఏ తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.అలాగే ఇటీవల జరిగిన విద్యార్థుల ఎఫ్ఏ3 మార్కుల గురించి ఆరా తీశారు. వంద శాతం పార్య ప్రణాళికతో ఫిబ్రవరి 4 నుంచి సబ్జెక్టుల వారీగా జరగబోయే మాక్‌టెస్ట్ లో విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు వచ్చేలా సాధన చేయించే దిశగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. అనంతరం అదే మండల పరిధిలో గల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో రికార్డు రూంను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీసి, వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా మీసేవా ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, కుల, ఆదాయ, జనన ధ్రువపత్రాలను త్వరితగతిన జారీ చేయాలని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జీసీడీఓ గౌసియా బేగం, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఆర్ఐ రాజు, సంబంధిత సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## బీసీ విద్యార్థుల సమర శంఖారావం ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త

హలో బీసీ ఛలో హైదరాబాద్ బీసీ విద్యార్థుల సమర శంకరావ సభ ఈ నెల 30వ తేదిన జరిగే వాల్ పోస్టర్‌ను బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ ఆధ్వర్యంలో మంగళవారం జయముఖి ఇంజనీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో విద్యార్థి సమర శంకరావం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపు మేరకు నర్సంపేటలోని జయముఖి కళాశాలలో విద్యార్థుల సమర శంఖారావం వాల్‌పోస్టర్లను పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెన్నూరి రవి ముదిరాజ్, బీసీ సంఘం నియోజకవర్గ నాయకులు మరుపాల వీరస్వామి, నర్సంపేట మండల అధ్యక్షులు బేతి భాస్కర్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, మహిళా ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవిలతో పాటు జయముఖి కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## దుర్గమ్మతల్లిని దర్శించుకున్న రంజిత్‌రెడ్డి

నెక్కొండ, జనవరి 28, ప్రభాతవార్త

నెక్కొండ మండలం నక్కలగుట్టతండ గ్రామంలోని దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసి దుర్గమ్మ తల్లిని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, కుసుమ చెన్నకేశవులు, చల్ల శ్రీపాల్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, వనం ఏకాంతం, ఎస్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్, నాయకులు బానోతు శ్రీకాంత్, నక్కలగుట్ట తండా అధ్యక్షుడు రవి, కుర్ర శ్రీను, వీరునాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కలుగీత పారిశ్రామిక సహకార సంఘం గ్రామ అధ్యక్షులుగా నాగెల్లి భాస్కర్‌గౌడ్ ఎన్నిక

దుగ్గొండి, జనవరి 28, ప్రభాతవార్త

కలుగీత పారిశ్రామిక సహకార సంఘం గ్రామ అధ్యక్షుడిగా నాగెల్లి భాస్కర్‌గౌడ్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మంగళవారం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా నల్లగొండ రమేష్‌గౌడ్, కార్యదర్శిగా తడుక మొగిలిగౌడ్, పాలకవర్గ సభ్యులు మోడెం ఎల్లమ్మ, సంకటి మల్లక్కలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక సహకార సంఘాల ఎన్నికల అసిస్టెంట్ రిజిస్టర్ విజయభాస్కర్‌రెడ్డి, ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగెల్లి భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. సంఘాన్ని బలోపేతం చేసే విధంగా నిరంతరం పాటుపడుతామన్నారు.





## వృద్ధాశ్రమం పరిశీలించిన అదనపు కలెక్టర్

జనగామ టౌన్, జనవరి 28 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని కళ్లెంరోడ్డులో గల వృద్ధాశ్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పరిశీలించారు.ఈసందర్భంగా



వయోధికుల సంక్షేమం, వారికి అందిస్తున్నసేవలు, ఆశ్రమనిర్వహణ, సంబంధిత రిజిస్టర్లను తనిఖీచేసి ఆరాతీశారు.అలాగే ఆశ్రమంలోని వంటగది, స్టోర్‌రూం, భోజనశాలలను పర్యవేక్షించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.అదేవిధంగా ఆశ్రమంలోని వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఆరోగ్యం ఎలా ఉంది? ఆశ్రమంలో అందిస్తున్న సౌకర్యాలు, భోజనం, తదితర వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.వృద్ధులకు అందించే సేవల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తద్వారా వారిలో మానసిక ఆందోళన దూరమవుతుందని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్‌వెంట డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, ఎఫ్ఆర్ఓ రాజు, ఆరోగ్యశాఖ పీఓ భాస్కర్, ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంద కృష్ణకు పద్మశ్రీ ప్రకటించడం హర్షనీయం

నల్లబెల్లి, జనవరి 28, ప్రభాతవార్త

ఆరోగ్య శ్రీ ఏర్పాటుకు మూల పురుషుడు ఎస్సీ వర్గీకరణ ఏర్పాటు ఉద్యమంకు శ్రీకారం చుట్టిన మహనీయుడు మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించడం హర్షనీయమని మండలంలోని



మేడపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆ మహనుభావుడి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనుభవం, అంకితభావం, సేవాగుణం, పోరాట స్ఫూర్తి కలిగిన వ్యక్తి పద్మశ్రీకి అర్హుడని కేంద్ర ప్రభుత్వం మంద కృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం గొప్ప విషయమని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు మామిడిపల్లి సంపత్, కార్యదర్శి మంద నరేష్, సభ్యులు చింటు, రాము, సాగర్, మధు, లక్ష్మణ్, నాగరాజు, నర్సయ్య, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట, జనవరి 28, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నేషనల్ హూమన్ రైట్స్ కమిటీ నూతన క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ మేరకు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం పలువురు మాట్లాడారు. కాగా కమిటీ సభ్యులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఈసీ మెంబర్ జి.భాస్కర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, గ్రేటర్ వరంగల్ కార్యదర్శి కోమాండ్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముల దిలీప్, వివిధ మండలాల అధ్యక్షులు కిషోర్, రాంబాబు, కారు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# బాలికల వసతి గృహంలో బల్దియా కమిషనర్ రాత్రి బస

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

వరంగల్ పట్టణంలోని ఉర్స్ గుట్ట వద్ద గల మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను సోమవారం రాత్రి వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ అశ్విని తానజీ వాఖేడే, ఉప కమిషనర్ ప్రసన్నారాణి తో కలిసి . ఆకస్మిక తనిఖీ చేశారు. సాయంత్రం హాస్టల్‌కు చేరుకున్న కమిషనర్ విద్యార్థులతో మమేకమై వారికి అందిస్తున్న ఆహారం, హాజరు, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించి దినచర్యపై ఆరా తీశారు. హాస్టల్ ప్రాంగణాన్ని, వంటశాలను స్టోర్ రూం, కూరగాయలు భద్రపరిచే గదిని, సిసి కెమెరాల నిర్వహణను స్వయంగా కమిషనర్ పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి రాత్రి భోజనం చేశారు. మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని, తాజా కూరగాయలు,ఆకుకూరలు అందించేలా కాంట్రాక్టర్ కు సూచించాలని కమిషనర్ తెలిపారు. పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. హాస్టల్ నిర్వహణపై విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం ఇస్తున్న కాస్మెటిక్స్ ఛార్జీలు, తదితర వస్తువులు అందాయా అని ఆరా తీశారు. విద్యార్థులు హాస్టల్లో ఎలాంటి సమస్య ఉన్నా అధికారులతో పాటు తన దృష్టికి తేవాలని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కళాశాలలో విద్యార్థినులతో కలసి కమిషనర్ రాత్రి బస చేశారు. మంగళవారం ఉదయం 5 గంటలకు రెసిడెన్షియల్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు చేసిన యోగ ఆసనాలను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, వార్డెన్లు ప్రియ, వరలక్ష్మి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



## వీరభద్రుడి హుండీ లెక్కింపు
## కోటి పది లక్షలు ఆదాయం

భీమదేవరపల్లి జనవరి 28 ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవాలయ హుండీ లెక్కింపు నిర్వహించారు. మంగళవారం రోజున కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయ సంక్రాంతి పర్వదినాన జరిగిన జాతర ఆదాయం ఆవరణలో హుండీ లెక్కింపు జరగగా ఆలయ ఈవో కిషన్ రావు తెలిపిన వివరాల ప్రకారం నోట్ల రూపంలో 33,87,817 రూపాయలు, నానాల రూపంలో 2,39,405 రూపాయలు 44 విదేశీ కరెన్సీ నోట్లు, 36, 27,222 రూపాయల్లోహుండీ ఆదాయం వచ్చిందని, టికెట్ల రూపంలో 30,71,341 రూపాయల్లో టెండర్ల రూపంలో 43,38,000 మొత్తం దేవాలయం 1,10,36,563. రూపాయల్లో జాతర ఆదాయం రాగా గత సంవత్సరం కంటే 15 లక్షల 97 వేల 58 రూపాయల ఆదాయం అదనంగా వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ పిడిశెట్టి కనకయ్య కంకల సమ్మయ్య సిద్ధమల్ల వెంకటేష్ పూజా రవీందర్ సదానందం వేటపూలు శ్రీనివాస్ శ్రీ సరస్వతి సేవా సమితి కొత్తకొండ సభ్యులు శ్రీ శ్రీనివాస సేవా సమితి అనుమకొండ సభ్యులు వెంకటేశ్వర స్వామి సేవా సమితి వరంగల్ సభ్యులు గోమాత సేవా సమితి ఉస్మాబాద్ సభ్యులు ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య ముఖ్య అర్చకులు రాంబాబు అర్చకులు శ్రీకాంత్ రమేష్ సందీప్ శివకుమార్ శరత్ చంద్ర శ్రావణ్ ఆలయ సిబ్బంది రవీందర్ నారాయణరావు శ్రీధర్ అనూష రాజు రాజేందర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు



## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం.

ప్రభాత వార్త ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 1 లోపు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఐదో తరగతితో పాటు 6,7,8,9 తరగతిలో మిగిలి ఉన్న సీట్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు . దరఖాస్తులు చేసుకోవడానికి కులం ఆదాయం ఆధార్ ఫోటో పుట్టిన ధ్రువీకరణ పత్రాన్ని తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రవేశపరీక్షలు ఫిబ్రవరి 23 వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ. మీడియా ద్వారా ప్రిన్సిపాల్ తెలియా చేశారు

# మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం ఆనందదాయకం..

### పాలాభిషేకంతో అభినందించిన మాదిగ కులాస్తులు...

ప్రబతా వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మహాజన నేత మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో మంద కృష్ణ మాదిగ కు ఘనంగా పాలాభిషేకం చేసిన బహుజన నాయకులు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాట్లాడుతూ దళిత హక్కుల కోసం ఏ బి సి డి ల వర్గీకరణ ఏర్పాటు చేయుట ఉద్దేశంతో 1994 జూలై 7వ తేదీన ప్రకాశం జిల్లా ఇదుముడి గ్రామంలో 20 మంది యువకులతో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అండగా నిలిచింది కేవలం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని అన్నారు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎస్సీ వర్గీకరణ కోసం పుట్టగా అనేకమైనటువంటి సామాజిక ఉద్యమాల కోసం పోరాటంచేసి నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డితో ట్యాంక్ బండ్ పై జరిగినటువంటి మహోన్నతమైనటువంటి ఉద్యమంలో గుండె జబ్బుతో బాధపడుతున్న పిల్లలకు ఉద్యమాన్ని చేపట్టి న ఘనత మంద కృష్ణ మాదిగదని కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందంటే ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన పథకమే ఆరోగ్యశ్రీ అది కేవలం ఎమ్మార్పీఎస్ పోరాటం ఫలితమే అని అన్నారు వాటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా వృద్ధులు వితంతువులు వికలాంగులకు పింఛన్లు తీసుకొచ్చిన చరిత్ర మందకృష్ణ మాదిగకు దక్కుతుందని విభజన సమయంలో రెండు రాష్ట్రాల్లో పింఛన్ విధానమలవుతుందంటే కేవలం ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమమే అని పఈ సందర్భంగా అన్నారు ఆకలి కేకలు అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేసి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి పేదలకు ఉచిత బియ్యం పంపించాలని ఉద్యమం చేసిన ఘనత మందకృష్ణ మాదిగ కే దక్కుతుందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యం బడుగు బలహీన వర్గాలకు బియ్యం అందించే పథకానికి ముందుండి యుద్ధం చేసిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కిందని సందర్భంగా వారన్నారు కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం బహుజనలకు దక్కిన అవార్డుగా మేము భావిస్తున్నామని అన్నారు ఫిబ్రవరి ఏడవ తేదీన జరగబోయేటువంటి వేల గొంతులు లక్షలాది డప్పులు ల నినాదంతో వర్గీకరణ అమలు చేస్తే కృతజ్ఞతగా డప్పుల మోత మోగుతుందని అన్నారు ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర సురేష్ మాదిగ రమేష్ మాది గ ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగకార్యదర్శి ఎల్తూరి సురేష్ మాదిగమేకల రవి మాదిగఅంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు మాది గ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రేణిగుంట్ల సాంబయ్య మాది గబిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతురి శంకర్ మాదిగగోపాల్పూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొయ్యడ రాజేందర్ మారపల్లి అనురుద్ మాదిగ ఎల్తూరి వినయ్ మాదిగ సంద్ర పవన్ మాదిగ మాటూరు శీనుమాదిగ ఎర్రోళ్ల ప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..






## మందకృష్ణ కు పాలాభిషేకం

భీమదేవరపల్లి జనవరి 28 ప్రభాతవార్త:

దళిత పోరాటయోధుడు మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం దళిత నాయకులు నిర్వహించారు. మంగళవారం రోజున ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మాట్ల వెంకట్ స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల దళిత



సంఘ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకుడుమాజీ ఉపసర్పంచ్ కొలుగురు రాజు మాజీ వైస్ ఎంపీపీ ఏగ్రా మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ముఖ్య అతిథులుగా హాజరై మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగాఎస్సీ వర్గీకరణ పై వృద్ధుల ,వితంతువుల, వికలాంగుల,పెన్షన్ల పెంచే విధానంపై, బడుగు బలహీన వర్గాల కోసం పోరాట ఫలితంగా "పద్మశ్రీ" ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పాలాభిషేక అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట్ల బిక్షపతి ,సురేష్, మాజీ ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్, కండె రమేష్ అంబాల రాజ్ మాడుగుల తిరుపతి మాడుగుల వీరస్వామి, సదానందం ,స్వామి చిరంజీవి, సాయన్న, గాదపాక రవి, గడిపి కొమురయ్య, రాజమోళి, చంద్రమోళి, తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ కమిషనర్ ను కల్సిన టీయుడబ్ల్యూజె నాయకులు

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీ143) హనుమకొండ జిల్లా కార్యవర్గం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను కమిషనరేట్ కార్యాలయములో మం



గళవారం మర్యాదపూర్వం కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. నూత్ననగా ఎన్నికైన కమిటీనీ సీపీ అభినదించారు. జర్నలిస్టులకు పోలీసులతో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని సిపి అంబర్ కిషోర్ ఝా యూనియన్ సభ్యులకు హామీ ఇచ్చారు. త్వరలో పోలీస్ వర్సెస్ జర్నలిస్ట్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ పెట్టుకుందామని సిపి తెలిపారు. యూనియన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాస్కపూరి సుధాకర్, అర్ష రాజ్ కుమార్, కోశాధికారి పొగాకుల ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఆరెల్లి కిరణ్, చింతల సత్యనారాయణ, సిరిమల్లసదానందం, గోకరాపు శ్యామ్, బుడిగే శ్రీనివాస్, దొమ్మటి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శులు మైద న సుధాకర్, బొమ్మగాని ఆదర్శ గౌడ్, పోడిశెట్టి కర్నాకర్, గడ్డం రాజు, స్వర్గం సంపత్ సిపి కలిసిన వారిలో పాల్గొన్నారు.

# క్రీడలద్వారానే యువకులలో ఆత్మస్థైర్యం పెంపొందుతుంది

## - ఎస్ఐ చెన్నకేశవులు

*జనగామ టౌన్, జనవరి 28 (ప్రభాతవార్త) :*
యువకులలో క్రీడలద్వారానే ఆత్మస్థైర్యం ధృఢసంకల్పం పెంపొందుతాయని జనగామ ఎస్ఐ చెన్నకేశవులు అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని ప్రెస్టన్ గ్రౌండ్‌లో ఖేల్ భారత్-2025 కబడ్డీ క్రీడోత్స



వాలను జనగామ ఎస్ఐ చెన్నకేశవులు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ చెన్నకేశవులు మాట్లాడుతూ జనగామ ఏబీవీపీశాఖ ఈ క్రీడోత్సవాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడలద్వారానే యువకులలో ఆత్మస్థైర్యం, ధృఢసంకల్పం పెంపొందుతాయన్నారు. విద్యార్థులకు కళాశాలస్థాయి నుంచి అనేక ఆటలు ఆడడం కారణంగానే అనేక విజయాలు తమ వ్యక్తిగత జీవితంలోకూడా ఒక లక్ష్యం పెట్టుకొని సాధించవచ్చునన్నారు. నేటి యువత చెడుదారిలో పట్టకుండా ఇలాంటి అనేకమైన ఆటలలో పాల్గొని శారీరక ధృఢత్వాన్ని పెంచుకొని ఈ దేశానికి, రాష్ట్రానికి భవిష్యత్ మన మీద ఆధారపడి ఉందని ఈసందర్భంగా గుర్తుచేశారు. జనగామ ఏబీవీపీ శాఖ మరిన్ని ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహించాలని కోరుకుంటున్నట్లు ఎస్ఐ చెన్నకేశవులు తెలిపారు. కార్యక్రమంలో ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు మహేందర్, ఉమర్, జిల్లా స్పోర్ట్స్ ఇన్‌చార్జి గుంటుపల్లి కార్తిక్‌సహ ఇన్‌చార్జి నితీష్, గణేష్, సాయి, శ్రవణ్, దుర్గాప్రసాద్, ప్రేమ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కవులు కళాకారులు సమాజానికి కళ్ళవంటి వారు

## - లయన్స్ పూర్వజిల్లా గవర్నర్ కన్న

*జనగామ టౌన్, జనవరి 28 (ప్రభాతవార్త) :*
కవులు కళాకారులు సమాజానికి కళ్ళవంటి వారని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వజిల్లా గవర్నర్ లయన్ కన్నపరశురాములు అన్నారు. పూర్వజిల్లా గవర్నర్ కవి, రచయిత లయన్ పొట్లపల్లి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా సోమవారంరాత్రి లయన్స్‌క్లబ్ జనగామ, జనగామఆబాద్ సంయుక్త ఆధ్వర్యంలో వైఎస్ఎస్ఆర్ లయన్స్ భవన్‌లో ఏర్పాటు చేసిన అభినందన సమావేశానికి అధ్యక్షుడు వై.సంజీవరెడ్డి అధ్యక్షత వహించగా పరశురాములు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించటంలో కవులు కళాకారులు పాత్ర కీలకం అన్నారు. కార్యక్రమ సమన్వయ కర్తలు, జోన్ చైర్మన్‌లు పజ్జూరి జయహరి, శ్రీభాష్యం రఘు, నాగబండి రవీందర్‌లు సన్మాన గ్రహీతలను సభకు పరిచయం చేశారు. కొలిపాక బాలయ్య, లగిశెట్టి ప్రభాకర్, జి.కృష్ణ, గుగ్గిళ్ల నరసయ్య, పెట్లోజు సోమేశ్వరచారి, జనగామశంకర్‌లను శాలువాలు జ్ఞాపకాలతో సన్మానించారు. సన్మానానికి స్పందించిన జి. క్రిష్ణ మాట్లాడుతూ రంగస్థలంలో రారాజులు నిజజీవితంలో దుర్భలులమైన మమ్మల్ని మా సేవలను గుర్తిస్తూ సత్కానించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇంకా సన్మానితులందరూ తమ తమ బాణీలో ప్రసంగించారు. ఇంకా నాయకులు డా. గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, కృష్ణజీవన్ బజాజ్, పులగం సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ సూర్యక్లబ్‌లో...:
ఇదేసందర్భం పురస్కరించుకొని లయన్స్‌క్లబ్ జనగామ సూర్యక్లబ్ అధ్యక్షుడు నల్లాయాదగిరి అధ్యక్షతన రీజియన్ చైర్మన్ వందుపట్ల రవీందర్‌రెడ్డి కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో కవి లగిశెట్టి ప్రభాకర్, కళాకారుడు జి.క్రిష్ణ, చిత్రకారుడు మసురం రాజేంద్రప్రసాద్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవినాయక్, డి.పూర్ణచందర్, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, జి.కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీబుగులు వేంకటేశ్వరస్వామికి అష్టదల పాదపద్మారాధన పూజ

*చిల్పూర్, జనవరి 28 (ప్రభాతవార్త) :*
చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆలయంలో మకర సంక్రాంతి మంగళవారం పురస్కరించుకొని శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజను



బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. కార్యనిర్వాహణాధికారి బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు ప్రత్యేకపూజలు చేశారు. శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి అష్టదళ పాదపద్మారాధన పూజకు వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, అర్చకులు బి.రవీందం శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో గ్రామాల అభివృద్ధి

## - సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

*బచ్చన్నపేట, జనవరి 28 (ప్రభాతవార్త) :*
బచ్చన్నపేటమండలం సాల్వాపూర్ గ్రామంలో నాలుగు పథకాలు అమలైనందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తినివెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ హరిబాబు గౌడ్‌లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాల్వాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గ్రామపంచాయతీగా సెలెక్ట్ చేసి లబ్ధిదారులకు నాలుగు సంక్షేమ పథకాలు అందజేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరిప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలో మారుమూల గ్రామమైన సాల్వాపూర్ గ్రామాన్ని గుర్తించి, పథకాలు అందరికీ అందించినందుకు కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. మండలఅధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్‌లను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎద్దుహరీష్, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, ఆముదాల మల్లా రెడ్డి, వేముల వెంకట్‌గౌడ్, గిద్దెల రమేష్, కోడూరి మహాత్మాచారి, నీలం రమేష్, గ్రామయూత్ అధ్యక్షుడు గీసనతీష్ ,సీనియర్ నాయకుడు తిగుళ్ల బాలయ్య, కీసరి రమేష్, క్రోతోజు బాల్‌చారి, నడిగొట్టు శ్రీకాంత్, గర్నపల్లి ఆంజనేయులు, చీర్ల వెంకటమ్మ కుమార్, వల్లూరి మంజులరవి, కుక్కల ఐలయ్య పడాల చిన్ననరసయ్య, చంద్రయ్య, తీగుళ్ల హరిబాబు, గర్నపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు - ఆటో డ్రైవర్లకు సీఐ అవగాహన

*పాలకుర్తి, జనవరి 28 (ప్రభాతవార్త) :*
పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి వాహన తనిఖీలను మంగళవారం మండలంలో పలుచోట్ల చేపట్టారు. పాలకుర్తి నుంచి కొండాపూర్‌కు 18మంది పాఠశాల విద్యార్థులను ఎక్కించుకుని వెళ్తున్న ఆటోను ఆయన గుర్తించారు. ఆటోలను ఆపి విద్యార్థులు, ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. సామర్థ్యానికి మించి తీసుకెళ్లవద్దని ఈసందర్భంగా డ్రైవర్‌ను హెచ్చరించారు. ఓవర్‌లోడింగ్ ఆటోలలో పిల్లలను వెళ్లనివ్వకుండా తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు బాధ్యతగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తనిఖీలలో ఎస్ఐలు పవన్ కుమార్, పాల్గొన్నారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# వికలాంగుడికి చేయూత అందించిన పొట్లపల్లి శ్రీధర్‌రావు

*చిల్పూర్, జనవరి 28 (ప్రభాతవార్త) :*
చిల్పూర్ మండలం గార్లగడ్డ గ్రామంలో జరిగిన ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవం కార్యక్రమంలోభాగంగా బాధావత్ రాజు అనే వికలాంగుడు తనకు సాయం అందించాలని కోరగా స్పందించిన చిల్పూర్ గుట్ట బుగులు వేంకటేశ్వరస్వామి చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు మంగళవారం బాధావత్ రాజుకు ఎలక్ట్రిక్ వీల్‌చైర్‌ను అందచేశారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు



ఆనందం వ్యక్తం చేస్తూ శ్రీధర్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే దీనికి సహకరించిన బొట్టు జాన్సన్‌కు రాజు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఐలపాక మనోజ్, దార అశోక్‌పాల్, సంజీవ, భీముడు యాదగిరి, సుందర్, గంగారం, నరసింహ, శంకర్, రాజు, వీరమ్మ, కమల, హరిదాస్ పాల్గొన్నారు.చేయమని కోరగా, వారు వెంటనే స్పందించి ఈరోజు అతనికి సహాయంగా ఎలక్ట్రిక్ వీల్ చైర్ ను అందించారు. గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ శ్రీధర్ రావు కి వారి తండ్రి కి హృదయపూర్వక ధన్యవాదాలు నామ సుమాంజలి తెలిపారు. దీనికి సహకరించిన బొట్టు జాన్సన్‌కి, గ్రామప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు అంటూ బాధవత్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువజన కాంగ్రెస్ జనగామ జిల్లా కార్యదర్శి ఐలపాక మనోజ్,దార అశోక్ పాల్, సంజీవ,భీముడు,యాదగిరి,సుందర్,గంగారాం, నరసింహ, శంకర్,రాజు, వీరమ్మ,కమల, హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

*పాలకుర్తి, జనవరి 28 (ప్రభాతవార్త) :*
ప్రభుత్వం రైతు భరోసాను అమలుచేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. పాలకుర్తిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడ్యా మంజుల భాస్కర్ పాలాభిషేకం చేశారు. ప్రభుత్వ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు వరంగా మారుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బైరుభార్గవ్, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగంకుమార్, గ్రామశాఖ అధ్యక్షులు కమ్మగారి నాగయ్య, సీనియర్ నాయకులు గంగు కృష్ణమూర్తి, పెనుగొండ రమేష్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్ పాల్గొన్నారు.



# పెద్ది చిల్లర రాజకీయాలు మానుకో

**-పదేళ్ల పాలనలో ఎన్ని ఇండ్లు కట్టించావు**

**-పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**

*నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త*

పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో పేద ప్రజలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎన్ని ఇండ్లు కట్టించావో చెప్పాలని, ఇకనైనా బుద్ధి తెచ్చుకొని చిల్లర రాజకీయాలు మానుకోవాలని తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క నిరుపేద కుటుంబానికి రూపాయలు ఐదు లక్షల రూపాయలతో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని మాయ మాటలతో గద్దెనెక్కి పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నర్సంపేట నియోజకవర్గంలో ఎన్ని ఇండ్లు కట్టించారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గతంలో మేము ఇందిరమ్మ మంజూరు చేసిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఇండ్ల నిర్మాణాలకు పట్టాలు అందించి ఇండ్లు లేని పేద ప్రజలకు మేలు చేస్తున్నామని అన్నారు. గతంలో నువ్వు ఇచ్చిన హామీలు ఎంత మేరకు నెరవేర్చావో చెప్పాలన్నారు. గిర్నిబావి నుంచి నర్సంపేటకు ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకువస్తానని వ్యాపారస్తులతో పాలాభిషేకం చేసుకున్న సుదర్శన్‌రెడ్డి ఏది మరి ఇండస్ట్రియల్ కారిడార్, మిర్చి పరిశోధన



కేంద్రం తీసుకువస్తానావు ఎక్కడ నీ మిర్చి పరిశోధన కేంద్రం , నర్సంపేట ఇరిగేషన్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలు ఉన్నాయని ఇచ్చిన హామీలు మర్చిపోయి తుపాకి రాముడి మాటలు ఇలాగే మాట్లాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిపై అవాకులు చెవాకులు మాట్లాడితే సహించేది లేదన్నారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని గ్రామాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తూ సభలు చాలా చక్కగా ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతున్నాయని గత బీఆర్ఎస్ పాలకుల తప్పిదాలతోనే ప్రజలు ఇబ్బందులు పడ్డారన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇక నుంచి మా నాయకుడి గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తప్పుడు మాట మాట్లాడిన నీకు ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,**

## బండి సంజయ్ వాఖ్యలను ఖండించిన బట్టు సాంబయ్య

*నల్లబెల్లి, జనవరి 28, ప్రభాతవార్త*

ఆదర్శమూర్తి ప్రజాకవి, కళాకారులు, స్వర్గీయ గద్దర్‌ను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడిన వాఖ్యలను తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అన్నారు. మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో బట్టు సాంబయ్య మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ అణగారిన



వర్గాల అభ్యున్నతికి నిరుపేద కుటుంబాలకు ఆదర్శమూర్తి ప్రజాకవి కళాకారులు, స్వర్గీయ గద్దర్ అన్న ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడిన తీరు శోచనీయమని, సహాయ మంత్రి అయినటువంటి పార్లమెంట్ సభ్యులుగా ఉండి అణగారిన వర్గాల కోసం బ్యాలం నుండి తన జీవితాన్ని మొత్తం సమాజానికి అంకితం చేసినటువంటి గద్దర్ అన్న గురించి చేసిన టువంటి వాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని ప్రజాస్వామ్యంలో వాక్ స్వాతంత్ర్యపు హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని కానీ హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఒక విప్లవ యోదున్ని ఈ రకంగా మాట్లాడడం సబబు కాదని, గౌరవమైనటువంటి రాజ్యాంగం కల్పించిన టువంటి పదవిలో ఉండి ఇతరులకు ఆదర్శంగా ఉండాల్సినటువంటి తమరు ఇటువంటి వాఖ్యలు చేయడం ఎంతవరకు సబబని ప్రధానమంత్రి నరేంద్రమోడి బండి సంజయ్‌ని మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని ఇంటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జరుపుల రమేష్‌నాయక్, గుగులోతు రఘునాయక్, బొట్ల శ్రీనివాస్, ఇనుగాల రవి, పాల్గొన్నారు.

## ఆశలకు రెండు రోజుల శిక్షణ

*నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త*

ఐటిసి ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా సహకారంతో ఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు నర్సంపేట ఎంపిడివో కార్యాలయంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైడీఎంహెచ్‌వో ప్రకాష్ మాట్లాడుతూ ఆడియోస్



లోపం వల్ల గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కౌమార బాలబాలికలు అనేక రుగ్మతలు ఎదుర్కొంటున్నారని తెలుపుతూ మన పెరటి తోటతో సీజనల్‌గా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు క్రమం తప్పకుండా తినాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి కేఎంసీ అసిస్టెంట్ ప్రొఫేసర్ డా.ఎం.దయాకర్ పాల్గొని ఆశాకార్యకర్తలకు అయోడిన్ ఉప్పు లోపం వల్ల థైరాయిడ్ గాయిటర్ లాంటి వ్యాధులు వస్తాయని కావున గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఆశా తాను ఆరోగ్యంగా ఉంటూ కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా ఉంచాలని కోరారు. బాలింత, గర్భిణీలు, కౌమార బాలికలు అయోడిన్ లోపాన్ని నివారించుకొని ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో కేఎంసీ అసిస్టెంట్ ప్రొఫేసర్ ఎం.దయాకర్, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, ఇన్స్టిట్యూట్ ఫర్ గోబల్ డెవలప్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ నల్లబెల్లి రాజు, నర్సంపేట ఓఆర్‌డబ్ల్యూ కోఆర్డినేటర్ ఉషా, కొమ్ముల, చెన్నారావుపేట ఓఆర్‌డబ్ల్యూ విజయకుమార్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ ఖబర్దార్

**-బండి సంజయ్ అనుచిత వాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు**

*నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త*

భారత దేశ మొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరమ్మపై తెలంగాణ ప్రజా యుద్ధనౌక గద్దర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఖబర్దార్, అనుచిత వాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్ అన్నారు. నర్సంపేట పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ప్రజా యుద్ధ నౌక గద్దర్‌పైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ గౌరవ నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి, పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గ యూగెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్‌పటేల్‌తో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి కేంద్రమంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మోడెం ఎల్లగౌడ్, రూపిక శ్రావణ్‌కుమార్, పొదిల్ల నరేష్, ఎస్‌కే షఫిక్, బొంత రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నూతన సభ్యత్వాల స్వీకరణ

*ఖానాపురం, జనవరి 28, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని 20 గ్రామ పంచాయతీల భూములు కలిగిన రైతులకు సహకార సంఘంలో సభ్యత్వాలు స్వీకరిస్తున్నట్లు జిల్లా ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ తెలిపారు. ఖానాపురం సొసైటి ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ మండల పరిధిలోని భూములు కలిగిన ప్రతి రైతు ప్రాథమిక సహకార సంఘంలో సభ్యుడై ఉండాలని రైతులకు సూచించారు. భూమి కలిగిన రైతు ప్రాథమిక హక్కుగా భావించి సంఘంలో శాశ్వత సభ్యత్వం తీసుకోవాలని రైతులను కోరారు. సభ్యత్వం స్వీకరించే రైతు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, ఫోటో, రూ.330తో సొసైటి కార్యాలయంలో చెల్లించాలని తెలిపారు. సొసైటి కార్యాలయంలో స్వీకరించే రశీదును భద్రపరుచుకోవాలని దీని ద్వారా సభ్యత్వం వస్తుందని అన్నారు. దీనిపై ఏమైనా సందేహాలు ఉన్నను మీ మీ గ్రామాల్లో ఉన్న సొసైటి డైరెక్టర్లను సంప్రదించాలని సమస్యలను నివృత్తి చేస్తారని రైతులకు సూచించారు. సభ్యత్వాలు స్వీకరించే క్రమంలో అధికారులు ఎల్లవేళలా కార్యాలయంలో అందుబాటులో ఉంటారని కావున రైతులు ఈ అవకాశాన్ని సదినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, సీఈవో ఎల్లబోయిన అంజనేయులు, డైరెక్టర్లు వేములపల్లి సునీత, నీలం సాంబయ్య, సొంటి లక్ష్మణ్, అన్నమనేని రవీందర్‌రావు, ఆబోతు అశోక్, మేకల కుమారస్వామి, బుద్దె తిరుపతి, భూసబోయిన రాజు, సిబ్బంది మేరుగు రాజు, కందుకూరి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ హామి మేరకు పెన్షన్లు ఇవ్వాలి

*ఖానాపురం, జనవరి 28, ప్రభాతవార్త*

పెన్షన్ పెంచి అందిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం నినాదాలతో ప్రభుత్వానికి అల్టిమేట్‌ను పెన్షన్ దారులు జారీ చేశారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరిమహిళలకు ప్రభుత్వం పెంచి ఇస్తానన్న పెన్షన్ పెంచకుండా 13 నెలలుగా మా పెన్షన్ దారులకు బాకీ పడ్డ డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఖానాపురం మండల కేంద్రంలో పెన్షన్ దారుల నిరసన వ్యక్తం చేసి ప్లకార్డులు చేత భూమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులకు మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు పలికారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాగం సతీష్, గంగాపురం రాజు, వడ్డె రాజశేఖర్, బరిగెల వీరన్న, కదుదూరి ఐలయ్య, పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తే, యాక్సిడెంట్స్ ఉండవు

**జిల్లా రవాణాశాఖ**

**అధికారి మొహమ్మద్ సంధాని**

*గణపురం జనవరి 28 ప్రభాతవార్త*

రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తే, యాక్సిడెంట్స్ ఉండవని జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని అన్నారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2025 లో భాగంగా తెలంగాణ జెన్కో, కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉద్యోగులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...రహదారి ప్రమాదాలకు ముఖ్య కారణాలు మానవ తప్పిదాల వల్లనే



జరుగుతున్నాయని, అందులో ముఖ్యంగా రోడ్డు నియమ నిబంధనలు పాటించకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. అతి ముఖ్యంగా ఓవర్ స్పీడ్, ఓవర్ టేకింగ్ , నెగ్లిజెంట్ అండ్ ర్యాష్ డ్రైవింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్,సెల్ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్పష్టంచేశారు. రోడ్డుపై నడిచే ప్రతి వ్యక్తి ఇది ఒక సమిష్టి బాధ్యతగా భావించి నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ మొహమ్మద్ సందని గారు సూచించారు. కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ సెక్యూరిటీవింగ్ ఇన్చార్జ్ రఘుపతి ,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుందర్ లాల్ , శ్రీనివాస్ , కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## ఏ వై ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

*చిట్యాల, జనవరి 28 ప్రభాతవార్త :*




భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏవైఎస్ మండల అధ్యక్షుడు సరి గొమ్ముల రాజేందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ వై ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, నైన్ పాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య లు హాజరై మాట్లాడారు. భారత స్వాతంత్రం అనంతరం డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతను ముసాయిదా కమిటీ ఏర్పడిందని చెప్పారు. ఛైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి నేతృత్వంలో రెండేళ్ల 11 నెలల 18 రోజులపాటు భారత రాజ్యాంగం లిఖించబడిందని పేర్కొన్నారు. జనవరి 26, 1950లో అమల్లోకి వచ్చిందని చెప్పారు. భారత రాజ్యాంగం లో కుల మతాలకతీతంగా అందరికీ ఓటు హక్కును ఓటు హక్కును కల్పించడం జరిగిందని తెలిపారు. కొంతమంది మతోన్మాదులు రాజ్యాంగాన్ని మార్చాలని యోచిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏ వైఎస్ జిల్లా మండల నాయకులు గుర్రపు రాజేందర్, జన్నె యుగేందర్, పుల్ల ప్రతాప్, పాము కుంట్ల చందర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్, ఉపాధ్యాయుడు చింతల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకో**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్**

*టేకుమట్ల జనవరి 28 ప్రభాతవార్త:*



పీడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప పోరాట యోధుడు గద్దర్ అని గద్దర్ పోరాట పటిమ ముందు బండి సంజయ్ ఎంతటి వాడని, బండి సంజయ్ బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని, కనీస జ్ఞానం లేని నీలాంటి అజ్ఞానికి ఓటు వేయడం కరీంనగర్ ప్రజల దౌర్భాగ్యం తెలంగాణ ఉద్యమంలో తన మాట పాట ఆటతో యావత్ తెలంగాణ సమాజాన్ని సంఘటితం చేసిన యుద్ధనౌక గద్దర్ అని కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలి... లేకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదు. బండి సంజయ్ తాను కేంద్రం మంత్రిని అనే విచక్షణ మరిచి గల్లి స్థాయి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. తెలంగాణ భావజాలం,తెలంగాణ అస్తిత్వం,పేదల పక్షాన పోరాడిన పోరాటయోధుల పై బిజెపికి ఎంత ద్వేషముందో మీ మాటలను బట్టి అర్థమవుతుంది. నీ వ్యాఖ్యలను బట్టి చూస్తే భవిష్యత్తులో ఈ దేశంలో ఆర్ఎస్ఎస్,బిజెపి భావజాలం ఉన్నవారికే ఏ ప్రతిభ పురస్కారాలు అయినా ఇస్తాం.ఎలాంటి అవినీతికి పాల్పడినా వాషింగ్ పౌడర్ నిర్మా సర్టిఫికెట్ ఇస్తాం అనే లాగా ఉన్నాయి. కనీస జ్ఞానం లేని నీలాంటి అజ్ఞానికి కరీంనగర్ బిడ్డలు ఓటు వేయడం, దరిద్రం కొద్ది నీకు మంత్రి పదవి ఇవ్వడం తెలంగాణ ప్రజల కర్మ. గద్దర్ గురించి మాట్లాడే స్థాయి అర్హత లేని బండి సంజయ్.బేషరతుగా గద్దర్ గారికి, తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పి తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## హమాలీ కార్మిక సంఘం సమస్యలను పరిష్కరించాలి

**లారీలను అడ్డుకున్న బొగ్గు టార్పాలిన్**

**లెవెలింగ్ హమాలీ కార్మిక సంఘం**

*గణపురం జనవరి 28 ప్రభాతవార్త*



తాము శ్రమదోపిడికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ బొగ్గు టార్పాలిన్ లెవెలింగ్ హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బుకిరాలి లను అడ్డుకున్నారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ భూపాలపల్లి ఓసి 1 ఓసి టు గనుల్లో ప్రతి లారీకి రూ. 150 చెల్లిస్తున్నారని ఓసి త్రీ లో మాత్రం కేవలం 100 రూపాయలు చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూములను సింగరేణి అప్పగించి కూలీలుగా మారాల్సిన పరిస్థితి వచ్చినప్పటికీ తమకు అండగా నిలవాల్సిన సింగరేణి అధికారులు దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థకు భూములు ఇవ్వడం వల్లే మాకు ఈ పరిస్థితి ఏర్పడిందని కనీసం మా సమస్యలను పరిష్కరించడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. సమీపంలోని రెండు ఓసి గనుల్లో ఒక్కో లారీకి 150 చెల్లిస్తున్నా ఓసి త్రీ లో మాత్రం మా పట్ల పూర్తి వివక్ష చూపిస్తున్నారని అన్నారు. తాము పనిచేసే చోట కనీస వసతులు కూడా లేవని కూర్చునేందుకు సరైన స్థలం లేదని షెడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చిన అధికారులు స్పందించడం లేదని ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు తమ సమస్యను పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్షులు చెవు రాజు మోహన్ రెడ్డి పి రాజయ్య సిహెచ్ రాజయ్య సిహెచ్ కుమార్ కే ఐలయ్య కటుకూరి సమ్మిరెడ్డి బి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గూడ్స్ వాహనాలలో కూలీలు ప్రయాణించవద్దు

**ఎస్సై శ్రావణ్ కుమార్.**

*చిట్యాల, జనవరి 28 ప్రభాతవార్త :*



గూడ్స్ వాహనాలలో కూలీలు ప్రయాణించి, ప్రమాదాలకు గురికా వద్దని ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్స వాలలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మంగళవారం కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గూడ్స్ వాహన యజమానులు వ్యవసాయ కూలీలను పరిమితికి మించి తీసుకు వెళ్ళవద్దని హెచ్చరించారు. గూడ్స్ వాహనాలను ఆశ్రయించకుండా ప్యాసింజర్ వాహనాలలో మాత్రమే ప్రయాణించాలని కోరారు. గూడ్స్ వాహనాలు అదుపుతప్పి బోల్తాపడే ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రమాదాలకు గురైన ప్రయాణికులకు ఎలాంటి ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండబోదని స్పష్టం చేశారు. మైనర్లకు వాహనాలను ఇచ్చే యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్యాసింజర్ వాహనాలలో ప్రయాణించి, ప్రమాదాలను నివారించాలని కోరారు. ఎస్ఐ మధుసూదన్, కానిస్టేబుల్స్ సందీప్, సురేష్, నాగరాజు, మహిళా కానిస్టేబుల్ శ్రావణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ అనిల్ కు ఘన సన్మానం

*భూపాలపల్లి రూరల్, జనవరి28, ప్రభాతవార్త:*

గత రెండు పర్యాయాలుగా భూపాలపల్లి మున్సిపాలిటీలో కౌన్సిలర్గా గెలుస్తూ ప్రజల మరియు కుల బాంధవుల ఆదర అభిమానులు పొందుతూ నిత్యం అన్నా అంటే నేనున్నానని ప్రజలకు తోటి మిత్రులకు సహాయ సహకారాలు అందిస్తున్న 24 వ వార్డు కౌన్సిలర్ కు శిరూప అనిల్ కు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్యులు మరియు వ్యాపారస్తులు మాజీ కౌన్సిలర్ శిరూప అనిల్ ను ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా మరెన్నో ఉన్నత పదవులు వరించి ఉన్నత శిఖరాలలో ఉండాలని ఆర్యవైశ్య కులస్తులకు అండగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పురుషోత్తం, సురేష్, అనిల్ ,రవి, రంజిత్, రాజేష్, శ్రావణ్, మనీ తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీ పాఠశాలలో టీచర్ పోస్టుల ఖాళీల భర్తీకి దరఖాస్తులు

*భూపాలపల్లి రూరల్ , జనవరి 28, ప్రభాత వార్త:*

తెలంగాణ మైనారిటీస్ గురుకుల పాఠశాల మరియు తెలంగాణ మైనారిటీస్ గురుకుల పాఠశాల మరియు కళాశాల లో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులు భర్తీ చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించు తేదీ 29012025 నుండి తేది 31012025 వరకు స్వీకరించబడును. అర్హత కలిగిన అభ్యర్థుల డెమో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ సొసైటీ హైదరాబాద్ నందు నిర్వహించబడును. ఖాళీగా ఉన్న పోస్టుల వివరములు మరియు అర్హతలు తెలుపడం జరిగింది.అభ్యర్థులు దరఖాస్తులు మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాల, పాత కలెక్టరేట్, మంజురునగర్, భూపాలపల్లి, జయశంకర్ భూపాలపల్లి నందు బయోడేటా తో పాటు విద్యా అర్హత నకలు కాపీలు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 04 గంటల వరకు సమర్పించవలెను. ఇతర వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నందు సంప్రదించగలరని జిల్లా మైనార్టీ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## కోట గుళ్ళు లో గణపురం, రేగొండ మెడికల్ ఆఫీసర్ల పూజలు

*గణపురం జనవరి 28 ప్రభాతవార్త.*



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో మంగళవారం గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు అల్లూరి అనూష, రేగొండ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమ బిందు లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు.

# విజ్ఞానవంతమైన సమాజంకై గ్రంథాలయాలు అభివృద్ధి చేయాలి

**-జిల్లా అధనపు కలెక్టర్**

**లెనిన్ వత్సల్‌టొప్పొ**

*మహబూబాబాద్,జనవరి28,ప్రభాతవార్త:*



విజ్ఞానవంతమైన సమాజం కోసం గ్రంథాలయ పాఠకులకు, పుస్తక ప్రియులకు ఉపయోగపకరంగా జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ అన్నారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపాలిటిలు ఎప్పటికప్పుడు గ్రంథాలయాల పన్ను చెల్లించాలన్నారు. 2024-25ఆర్థిక సంవత్సరం ఖర్చు చేసిన నిధుల వివరాలు, 2025-26బడ్జెట్ అంచనాలు ఆమోదం కోసం పంపేందుకు అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జె.హరిప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్‌రెడ్డి, జిల్లా పౌరసంబంధాల అధికారి వల్లోజి శ్రీనివాస్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, రుద్రారపు వీరేందర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా లాలా లజపతిరాయ్ జయంతి వేడుకలు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి28,ప్రభాతవార్త:*



లాలా లజపతిరాయ్ 160వ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక సాయిదత్త ఒకేషనల్ జూనియర్ కాలేజిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజి సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ పంజాబ్ కేసరి భారత స్వతంత్ర్య సంగ్రామంలో అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి స్వతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తి ప్రధాత అని, సైమన్ గో బ్యాక్ అనే నినాదాన్ని ఇచ్చి భారతీయులలో స్వతంత్ర్య కాంక్షలు నెలకొల్పి బ్రిటిష్ ప్రభుత్వానికి వణుకు పుట్టించిన ఒక కర్మయోగి అన్నారు. కుదురుపాక వివేక్, లక్ష్మణ్, గంగాధర్, రోహిత్, లక్ష్మినారాయణ, రామకృష్ణ, కాలేజి ప్రిన్సిపల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ప్రత్యేక అధికారిగా జిల్లా అధనపు కలెక్టర్

*మహబూబాబాద్,జనవరి28,ప్రభాతవార్త:*



మున్సిపల్ పాలక వర్గం గడువు ముగిసినందున మహబూబాబాద్ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లేనిన్ వత్సల్‌టొప్పొ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్‌యాదవ్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు మహ్మద్ రఫి, సహా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, కార్యదర్శి కొప్పు ప్రసాద్, ఉపాధ్యక్షులు హరిప్రసాద్, టిజివో నాయకులు, ఇంచార్జ్ డిపిఆర్‌వో వల్లోజి శ్రీనివాసరావులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## దివ్యాంగ బాలికకు వీల్‌చైర్ అందజేత

*బయ్యారం,జనవరి28,ప్రభాతవార్త:*

బయ్యారం మండలకేంద్రానికి చెందిన దివ్యాంగ బాలిక అపర్ణకు వోప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్‌చైర్ మంగళవారం అందజేశారు. పుట్టుకతోనే వికలాంగత్వం కలిగిన బాలిక అపర్ణ సంస్థను సంప్రదించగా వారు దాతల సహకారంతో వీల్‌చైర్ తెప్పించి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ నాగవెల్లి శ్రీనివాస్, సభ్యులు కర్రె శ్రీనివాస్, జిలుకర శ్రీకాంత్, షేక్ బషీర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు. ఇప్పటి వరకు సంస్థ ఆధ్వర్యంలో 150మందికి వీల్‌చైర్స్ అందజేసినట్లు తెలిపారు.



## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

*మహబూబాబాద్ టౌన్,జనవరి28,ప్రభాతవార్త:*



ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులందరికి పాత పెన్షన్‌ను పునరుద్దరించాలని టిఎస్ సిపిఎస్ ఈయు రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె మొబిన్ అహ్మద్ కోరారు. కేంద్ర ప్రభుత్వం ఈ నెల 24న విడుదల చేసిన ఏకీకృత పెన్షన్ విధానం యుపిఎస్ అమలుకు సంబందించిన నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తూ నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం ఎన్‌ఎంఓపిఎస్ సెక్రటరీ స్థితప్రజ్ఞ ఇచ్చిన పిలుపులో భాంగా మంగళవారం నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004తర్వాత నియామకమైన ఉద్యోగులకు పాత పెన్షన్ లేకపోవడం బాధాకరం అన్నారు. వెంటనే ప్రభుత్వ ఉద్యోగులందరికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని లేనియెడల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జెఎసి జిల్లా నాయకులు సింగు రమేష్, పొలెపల్లి శ్రీనివాస్, వెంకటరెడ్డి, స్వరూపారాణి, అహ్మద్‌ఖాన్, శ్రీనివాస్, కళ్యాణ్, ఎం.జె రెడ్డి, సత్యనారాయణ, శివకుమార్, లక్ష్మి, వీరలక్ష్మి, రుచిత, రమేష్, కె రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*బయ్యారం, ప్రభాత వార్త, జనవరి 28.*



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బయ్యారం సహకార సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 26వ తారీఖున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ ఒకేరోజు నాలుగు పథకాల ప్రారంభించడంతో ప్రజల జీవితంలో వెలుగులు నింపారని వారన్నారు. లింగమంతుల జాతర సమయానికి బిటి రోడ్డును, విద్యుత్ స్తంబాల నిర్మాణం పూర్తి చేయాలి.. జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలోని లింగమంతుల గుడికి సంబంధించిన రహదారిని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.త్వరలో జరగబోయే లింగమంతుల జాతర సమయానికి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ తో మాట్లాడారు. అలాగే లింగమంతుల గుడి ప్రాంగణంలో వర్షానికి కూలిపోయిన కరెంటు స్తంభాలను నిర్మాణం చేసి వాటికి లైట్లను అమర్చాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,వేల్పుల శీను, తమ్మిశెట్టి వెంకటపతి,చెరుకుపల్లి నర్సయ్య,మండ నాగరాజు, రాసమల్ల నాగేశ్వరరావు,బోడ రమేష్, గుంజ వీరస్వామి, పోతుగంటి సుమన్,సూరం వెంకటరెడ్డి,మధుకర్ రాజు, పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## తూతూ మంత్రంగా కొనసాగుతున్న సోషల్ ఆడిట్ గ్రామసభలు

*మరిపెడ,జనవరి28,ప్రభాతవార్త:*

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం ద్వారా నిర్వహిస్తున్న సోషల్ ఆడిట్ గ్రామసభలు తూతూ మంత్రంగా, మొక్కుబడిగా కొనసాగుతున్నాయి. 2023ఏప్రిల్ నుండి 2024వరకు జరిగిన పనులపై అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. సోషల్ ఆడిట్‌లో భాగంగా మంగళవారం నాల్గోవ రోజు ఉల్లెపల్లి, గుండెపూడి, బుర్కితండా, బాల్యతండా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సభలు సుమారు ఉదయం 10.30గంటలకు నిర్వహించడంతో గ్రామాల్లోని ఉపాధి కూలీలు 9గంటలకే పనుల కోసం బయటకు వెళ్లడంతో గ్రామసభ జనం లేక వెలవెల బోయింది. అసలు ప్రజలు లేకుండా, కూలీలు లేకుండా అధికారులు స్పెషల్ ఆడిట్ చేయడం ఎంటని ప్రశ్నిస్తున్నారు. చేసిన పనులకు సక్రమంగా బిల్లులు చెల్లించడం లేదని కూలీలు ఆరోపిస్తున్నారు. హైద్రాబాద్‌లో నివాసం ఉండే వారికి సైతం బ్యాంకు ఖాతాల్లో ఉపాధి డబ్బులు వేసినట్లు గ్రామసభల్లో వెలుగులోకి వచ్చాయి. గ్రామసభల్లో పని జరిగిన ప్రదేశాల్లో ఉపాధిహామి బోర్డులు పెట్టలేదని, పని ప్రదేశాల్లో కూలీలకు మాస్టర్లపై సంబందిత అధికారులు రోల్ కాల్ చేయకపోవడం, కూలీలకు పేస్లిప్స్ అందజేయకపోవడం, వర్క్ ఫైల్ రోజ్ గార్ దివాస్ నిర్వహించకపోవడం, మాస్టర్లలో కొట్టివేతలు, దిద్దుబాట్లు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామి అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ విద్య పరీక్షపై అవగాహన సదస్సు

*మహబూబాబాద్ రూరల్,జనవరి28,ప్రభాతవార్త:*



జిల్లాకేంద్రంలోని అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్స్, పర్యావరణ విద్య పరీక్షపై మంగళవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఐఈవో మదార్‌గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 29న మానవతా నైతిక విలువలు, 30న పర్యావరణ విద్య పరీక్ష, 31న మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్, ఫిబ్రవరి 1న రెండవ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్స్, ఫిబ్రవరి 3 నుండి 22వరకు సైన్స్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నట్లు పెర్కొన్నారు. ఈ పరీక్షలను ఎలాంటి అవకతవకలు జరుగకుండా సజావుగా నిర్వహించాలన్నారు. ప్రతి కళాశాలలో సిసి కెమెరాల పర్యవేక్షణలో ప్రయోగ పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ పరీక్షలకు సంబందించి ప్రశ్నపత్రాలు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకొవాలని, మార్కులు ఆన్‌లైన్‌లో వేసేటప్పుడు చాలా జాగ్రత్తగా సరిచూసుకొని సబ్‌మిట్ చేయాలని, పరీక్షలను సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## సిపిఎస్‌కు వ్యతిరేకంగా నిరసన

*బయ్యారం,జనవరి28,ప్రభాతవార్త:*

బయ్యారం మండలంలోని ఎంపియుపిఎస్ రంగాపురం పాఠశాలలో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో సిపిఎస్ రద్దు, యుపిఎస్ విధానం సరికాదని, ఓపిఎస్ ముద్దు అనే నినాదంతో కేంద్రప్రభుత్వంపై నల్లబాడ్జిలు, ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. నూతన స్కీంలతో ఎటువంటి లాభం లేదని ఓపిఎస్‌ను మాత్రమే అమలు చేయాలన్నారు. హెచ్.ఎం గుగులోతు రామారావు, నర్సింగరావు, లింగ్య, రాంబాబు, మంగిలాల్, రమేష్, లక్ష్మినారాయణ, కుమారి తదితరులు పాల్గొన్నారు.



# వన్ నేషన్..వన్ స్టూడెంట్

**జాతీయ విద్యావిధానంలో ప్రతి విద్యార్థి వివరాలు నమోదు**

**ఈనెల 31తో ముగియనున్న విదార్థుల వివరాలు**

**నర్సింహులపేట,జనవరి 28, ప్రభాతవార్త**

వన్‌నేషన్,వన్ స్టూడెంట్ పేరిట ప్రతి విద్యార్థి విద్యార్హతల వివరాలు నమోదు చేయాలని కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యావిధానంలో భాగంగా ఒకే కార్డులో ప్రతి విద్యార్థి వివరాలు నమోదు చేయాలనే ఉద్దేశ్యంతో(ఆటోమెటిక్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ)విధానాన్ని ప్రవేశపెట్టింది.



జిల్లాలోని 18మండలాల్లో పరిధిలోని 1215 పాఠశాలలు ఉండగా అందులో 1,00,475 విద్యార్థులున్నారు. రెండు నెలల నుండి అపార్ నమోదు చేపడుతుండగా ఇప్పటివరకు 41,685 వివరాలు మాత్రమే నమోదు చేశారు. ఈ నెల 31లోపు పూర్తి కావల్సి ఉన్నప్పటికి అవుతుందా లేదా అనేది వేచి చూడాలి.

**అపార్ అంటే ఏమిటి ?**

మనదేశంలో పౌరులకు ఇస్తున్న అధార్‌కార్డులాంటిది. ఇందులో విద్యార్థి పేరు, తండ్రిపేతో సహా అన్ని వివరాలు నమోదు చేయబడుతాయి.

**జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి**

జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థుల అపార్ నమోదుకు త్వరితగిన పూర్తి చేసెందుకుగాను ఉపాధ్యాయులు కృషి చేయాలి,అపార్ నమోదు కాకముందే విద్యార్థుల వివరాలను తల్లితండ్రులు ఉపాధ్యాయులు చెకచేసుకోవాలి, ఒకసారి అపార్‌లో విద్యార్థుల వివరాలు నమోదైతే మార్పుకునేందుకు వీలుండదు,అపార్లో డిజేలాకర్ ద్వార విద్యార్థి వివరాలు నిక్షిప్తం చేయబడుతాయి.భవిష్యత్‌లో అపార్ ఐడి చాల ఉపయోగపడ్తుంది.

## తొర్రూరు వార్త

## ఆలయ చైర్మెన్‌గా అశోక్‌రెడ్డి

**నర్సింహులపేట,జనవరి 28, ప్రభాతవార్త**

మండలంలోని జయపురం గ్రామంలో ఎంతో ప్రసిద్దిగాంచిన శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం చైర్మెన్‌గా నెలకుర్తి అశోక్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ...ఆలయాభివృద్దికి కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపెద్దలు నర్సింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, శ్రీనివాస్, వాసు, ఐలయ్య, లింగారెడ్డి,మాజీ సర్పంచ్ యాకన్న,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు జిల్లా అధ్యక్షుడుగా మహేష్

**తొర్రూరు,జనవరి 28,ప్రభాతవార్త**



జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షునిగా తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన చిట్టిమల్ల మహేష్ ఎన్నికయ్యారు.ఈ మేరకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ప్రకటించారు.ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం కు చెందిన బెజ్జం ప్రేమ్ కుమార్ లను నియమించారు.సమావేశంలో సంఘం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ నియామకం చేపట్టడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు.మొదటి నుండి సంఘంలో చురుకుగా పనిచేస్తున్నందున సంఘ బలోపేతం కోసం కృషి చేస్తూ ముందుకెళ్ళాలని నూతన అధ్యక్షుడు మహేష్‌కు,ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్‌లకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్,ప్రధాన కార్యదర్శి బెజ్జం ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ తమపై నమ్మకం జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్‌కు జాతీయ కార్యదర్శి అనోద భాస్కర్‌లకు,మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.తమ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘ అభివృద్ది కోసం జాతి ఐక్యత కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## సైబర్ నేరాలపై అవగాహాణ

**నర్సింహులపేట,జనవరి 28, ప్రభాతవార్త**



సైబర్ నేకాలపై విద్యార్థులకు పోలీసులు అవగాహణ కల్పించారు.మంగళవారం మండలంలోని పెద్దనాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్,విద్యాశాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల సైబర్ నేరాలు మత్తు పదార్థాలు,చట్టాలు,రోడ్డు భద్రత నియమాలపై అవగాహణ కలిగించారు.ఈ సందర్బంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ..విద్యార్థులు సైబర్ నేరాలపై పూర్తిగా అవగాహణ పెంచుకోవాలన్నారు.తల్లితండ్రులు సైబర్ నేరాలతో మోసనోకుండా ఉండటానికి విద్యార్థులు వారిని అప్రమత్తం చేయాలని సూచించారు.మత్తు పదార్థాలు తీసుకోవడం వలన జరిగే అనార్థాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామ్మోహాన్‌రావు,ఎచ్ఎం జానకి,సుమన్ ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు,జనవరి 28,ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పార్టీ మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ సోమ రాజశేఖర్ అన్నారు.మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఆత్మీయ భరోసా రైతు భరోసా రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు.రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఆర్థిక స్థిరత్వం పెరుగుతుందన్నారు.విత్తనాలు సాగు పద్ధతుల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడు సహాయం చేస్తుందని తెలిపారు.ప్రతి పేద కుటుంబానికి పథకాలు ఎంతో మేలు చేస్తుందన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కానంగెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి,నాయకులు గుండాల నర్సయ్య,తాళ్లపల్లి భిక్షం గౌడ్,నల్లపు రాజు,నల్లమాన సమ్మయ్య,జలీల్,సుదర్శన్,బచ్చలి లక్ష్మణ్,ఇమ్మడి శ్రీనివాస్,వెంకన్న యాదవ్,మల్లారెడ్డి,హేమంత్,వెలుగు మహేశ్వరి,సాగర్,బంధు వెంకన్న,వై.శ్రీనివాస్,గిరిధర్,బానోతు నరేష్,మధు,అనిత,మేష్య నాయక్,రమేష్ నాయక్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**చిన్నగూడూరు,జనవరి28,ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని కెజీబీవి పాఠశాలలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తమమైన ఫలితాలు సాదించి జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థులు కేవలం ఉత్తీర్ణత పొందడమే కాకుండా ఉన్నతమైన ఫలితాలు సాదించేలా కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు, వంటగది, ఆహార పదార్థాలు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పదొవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో తీసుకోవాల్సిన కోర్సుల గురించి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ వసతిగృహాల్లో మెనూ ప్రకారం భోజనం సిద్ధం చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట కస్తూర్బా ఎస్.ఓ లలిత, స్పెషల్ ఆఫీసర్ సరస్వతి, ఉపాధ్యాయులు, వసతిగృహ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల ప్రజల అభ్యున్నతియే ప్రభుత్వ లక్ష్యం

**గార్ల, జనవరి28 (ప్రభాతవార్త)**



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారిగా అమలు చేస్తు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతియే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మండల సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్‌పార్టి మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. సంక్షేమపథకాల అమలును హర్షిస్తు మంగళవారం స్థానిక నెహ్రుసెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు క్యాబినెట్ సభ్యుల చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన అబ్దిదారులకు అందించాలని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి యుద్ధప్రాతిపదికన అమలులో భాగంగా మండల పరిధి బిఆర్ఎన్ తండా పంచాయితీని పైలెట్ ప్రాజెక్టులో ఎంపిక చేయడం ఒకశుభసూచకమన్నారు. పుల్లూరు రెవిన్యూ పరిధిలో 2301.32 గుంటల భూమిగల 1096మంది రైతులకు రైతుభరోసా కింద 1,38,56,621 రూపాయలను ఆయా రైతుకాతాలో జమచేయడం జరిగిందన్నారు. ఇచ్చిన మాటతప్పు కుండా హామీలను అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాటి అని అమలు చేస్తున్న పథకాలు అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్‌లో మరిన్నో అభివృద్ది పథకాలు అమలు చేయడం, రాష్ట్రాన్ని సంక్షేమబాటలో పయనించే విధంగా అభివృద్ది చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మాజీ జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, పుల్లూరు మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్, మండల సీనియర్ నాయకులు మండా రాములుగౌడ్, శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, గుగులోత్ శ్రీనివాస్, బాణోత్ హతీరాంనాయక్, భూక్య రాంసింగ్, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, కె.శ్రీనివాస్, సుందర్, ఉపేందర్‌రెడ్డి, రావూజినాయక్, తదితరులున్నారు.

## స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరణ

**తొర్రూరు,జనవరి 28,ప్రభాతవార్త**

తొర్రూరు మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా మహబూబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టుప్పో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.పాలకవర్గం కాలం ఆదివారంతో ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించింది ఇందులో భాగంగా మహబూబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమిషనర్ శాంతికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.అనంతరం మున్సిపాలిటీ సంబంధించిన సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలు సిబ్బంది వివరాలు తెలుసుకున్నారని కమిషనర్ తెలిపారు.పట్టణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే చేపట్టాల్సిన కార్యక్రమాలు చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టా స్వామి హెల్త్ అసిస్టెంట్ రాజు,జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత ఎస్సైకి సన్మానం

**నెల్లికుదురు,జనవరి 29, ప్రభాతవార్త**

జనవరి 26 గణతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని ప్రభుత్వ అందచేసిన ఉత్తమ అధికారుల్లో ఉత్తమ అధికారిగా స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు ఎంపికై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు.ఈ క్రమంలో మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి నవీన్‌రావుతోపాటు పలువురితో కలిసి ఎస్సైని మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని మేచరాజుపల్లికి చెందిన నాయకులు కొత్తూరు విజయ్ కుమార్,పెద్దబోయిన వెంకన్న,ఎల్తూరి యాకయ్య,శ్రీను,ఆలేటి ఉప్పలయ్య,కోటగిరి దేవేందర్,రాపాక యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైస్‌మిల్‌లో పిడిఎస్ బియ్యం స్వాధీనం

## రవాణాకు సిద్ధంగా 216 క్వింటాళ్లు

## లారీ, రెండు ద్విచక్రవాహనాలు సీజ్

## వివరాలు వెల్లడించిన విజిలెన్స్ ఓఎస్‌డి

*గూడూరు, జనవరి 28, ప్రభాతవార్త*

మండలంలోని ఓ రైస్‌మిల్లు నుండి అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న పిడిఎస్ బియ్యాన్ని సివిల్ సప్లయ్స్ విజిలెన్స్ విభాగం అధికారులు మంగళవారం పట్టుకున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మిల్లు వద్ద నిఘా పెట్టి పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మిల్లులో రవాణాకు సిద్ధం చేసి ఉంచిన 432 బస్తాలను తరలించేందుకు ఒక లారీని కూడా అందుబాటులో పెట్టుకున్న సమయంలో అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఈ ఆపరేషన్ సోమవారం అర్థరాత్రి నుండి మంగళవారం సాయంత్రం వరకు కొనసాగింది. విజిలెన్స్ ఓఎస్‌డి ప్రభాకర్ తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని అప్పరాజుపల్లి శివారులో నిర్వహిస్తున్న రాజం రాజేశ్వరి మిల్లులో ఈ అక్రమంగా నిల్వ చేసిన బియ్యాన్ని రవాణాకు సిద్ధం చేస్తుండగా అధికారులు పట్టుకున్నారు. ఈ మిల్లు నుండి సోమవారం అర్థరాత్రి పిడిఎస్ బియ్యాన్ని తరలించేందుకు లారీలో లోడ్ చేస్తున్నట్లు హైదరాబాద్‌కు అందిన సమాచారం మేరకు తాము వెంటనే మహబూబాబాద్ డిఎస్‌ఓ ప్రేమ్‌కుమార్‌ను అప్రమత్తం చేయడం జరిగిందని, వెంటనే ఆయన తన సిబ్బందితో అదేరాత్రి అప్పరాజుపల్లిలోని మిల్లు వద్దకు వచ్చి సోదా చేపట్టారని ఓఎస్‌డి ప్రభాకర్ తెలిపారు. అదే సమయంలో రెండు ద్విచక్రవాహనాలపై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పిడిఎస్ బియ్యాన్ని మిల్లుకు వద్దకు తెచ్చారని, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా చుట్టు పక్కల గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున ఖరీదు చేసి తెచ్చి మిల్లు వద్ద రూ. 16 చొప్పున అమ్ముతున్నట్లు చెప్పారని ఓఎస్‌డి తెలిపారు. వెంటనే ఈ ద్విచక్రవాహనాలపై తెచ్చిన బియ్యం 2.90 క్వింటాళ్లను స్వాధీనం చేసుకొని సదరు ఇద్దరు వ్యక్తులను, వారి ద్విచక్రవాహనాలను స్థానిక పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ బియ్యాన్ని ఖరీదు చేసిన మిల్లు యాజమాన్యం వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రాగంపేటలోని శివరాం రైస్‌మిల్లుకు తరలిస్తున్నారని తెలిపారు. ఆ మిల్లు వారు సిఎంఆర్ పెట్టడానికి ఈ బియ్యాన్ని వాడుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా ఖరీదు చేస్తున్న రాజరాజేశ్వర మిల్లువారిపై, వీరి నుండి సేకరిస్తున్న రాగంపేట శివరాం రైసుమిల్లువారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని అదే లారీలో మంగళవారం సాయంత్రం కేసముద్రం ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించి లారీని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించనున్నట్లు ఓఎస్‌డి తెలిపారు. ఈ దాడుల్లో ప్రత్యేకాధికారి లక్ష్మ, ఎఎస్ఓ రమేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పాటించాలి

*గూడూరు, జనవరి 28, ప్రభాతవార్త*

వాహనం నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పాటించాలని గూడూరు సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో గూడూరులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భద్రతా వారోత్సవాల ప్లెక్సీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులందరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. మేజర్లు మాత్రమే వాహనాలు నడపాలని, అది కూడా ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని కోరారు. ప్రయాణ సమయంలో ద్విచక్రవాహనదారులు హెల్మెట్ విధిగా ధరిం చాలని, పాన్ మసాలాలు, గుట్కాల వంటి వాటికి దూరంగా ఉండాలని కోరారు. అతివేగం కూడా ప్రమాదకరమని, రోడ్లపై ఉన్న సూచికల ఆధారంగా తమ ప్రయా ణాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మునిసిపల్ కమీషనర్‌ను స్వాగతించిన నాయకులు

*కేసముద్రం, జనవరి 20, ప్రభాతవార్త*

కేసముద్రం మునిపల్ కమీషనర్‌గా నూతనంగా భాధ్యతలు చేపట్టిన ప్రసన్నరాణిని పలువురు స్థానిక నేతలు కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. కేసముద్రం మునిసిపాలిటీ తొలి కమీషనర్‌గా భాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, దస్రునాయక్, రావుల మురళి, బండారు వెంకన్న, కదిరె సురేందర్, చిలువేరు సమ్మయ్య, డైరెక్టర్లు వసంతరావు, అయూబ్‌ఖాన్, రమేష్, మురళి, గణేష్, శ్రీనివాస్, సుధాకర్, తాజొద్దీన్, ఎలేందర్, రషీద్‌ఖాన్, నయీం, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో చేరికలు రాష్ట్ర కార్యదర్శి అశోక్

*కొత్తగూడ జనవరి 28 ప్రభాత వార్త*

ఇటీవల కాలంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీ నుండి ఎస్సీ, సిట్టిపాటి ముఠాగా ఏర్పడి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ యతేంద్ర కుమార్ వర్గములో చేరిపోయారు. భారత విప్లవద్యమంలో ప్రతిఘటన పోరాటాన్ని పురోగమింప చేయడానికి ముందు బాగాన పనిచేస్తున్న పెద్ద చంద్రన్న పార్టీలో పాకాల కొత్తగూడా మండలంలోని కార్యకర్తలు నాయకులు చేరుతున్నట్లు ప్రకటించారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలో అనేక నిర్బంధాలు, కేసులు, జైళ్ల పాలై విప్లవాద్యమంలో కొనసాగుతున్న కార్యకర్తలు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో కొనసాగుతామని ప్రకటించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో చేరిన వారి పేర్లు. ముష్మి గ్రామపంచాయతీ నుండి భూక్య శంకర్ మాజీ సర్పంచ్ ఎంపీటీసీ కొత్తగూడ మండల వైస్ ఎంపీపీగా పనిచేసి నిత్య నిర్బంధం కొనసాగిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగాడు. ఆ పార్టీకి రాజీనామా చేసి ప్రతిఘటన పోరాటాన్ని నడిపిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీ విప్లవ పంథాను చూసి భూక్య శంకర్ నాయకత్వంలో పలువురు చేరారు. అలాగే రాంపురం గ్రామపంచాయతీకి చెందిన కుందనపల్లి గ్రామానికి చెందిన ఇచిండా మద్దెల రమేష్ నాయకత్వం లో పలువురు చేరారు. అలాగే గుండంపెల్లి గ్రామపంచాయతీకి చెందిన (గుడి తండాకు) చెందిన తీగల మహేందర్, తిమ్మాపురం గ్రామ పంచాయతీకి చెందిన సుంకర బోయిన యాకయ్య తదితరులు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.. గత 55 సంవత్సరాలుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గోదావరి లోయ పరిహాక ప్రాంతంలో పనిచేస్తూ వస్తుంది. ఆదివాసీలు, గిరిజనలు, పేద ప్రజలకు 10 లక్షల ఎకరాలు సాగు భూమిని సాధించి పెట్టిందన్నారు. అటవీ శాఖ దాడులు, దౌర్జన్యాలు, పంటను ధ్వంసం, తప్పుడు కేసులను, వ్యతిరేకిస్తూ ప్రజలకు అండగా నిలబడిందన్నారు. ఆదివాసి ప్రాంతంలో రోడ్డు సౌకర్యం, సాగు, తాగునీరు, గృహ, విద్యా, వైద్యం, విద్యుత్తు సౌకర్యాలు పోరాటాల ద్వారానే సాధించుకున్న మన్నారు. ఈ ప్రాంతాలు అభివృద్ధి జరిగాయి అంటే విప్లవకారుల నాయకత్వంలోనే జరిగిందనేది గుర్తించాలన్నారు. భూమి, భుక్త, విముక్తి కోసం జరిగే ఉద్యమాలలో ఆదివాసులు, గిరిజనలు, పేద ప్రజలు పిలుపునిచ్చారు. విప్లవ పార్టీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను, అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ గోపన్న, బండపల్లి వెంకటేశ్వర్లు, ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సనప పొమ్మయ్య, ఎస్.కె బాబన్న, జోగా రణధీర్, సిద్ధబోయిన జీవన్, గొగ్గల రాంబాబు, జె రామచంద్రు, బద్దుల పాపయ్య, గుండె శ్రీను తదితరులు పాల్గొన్నారు.






# మడగుడా ఆశ్రమ పాఠశాలలో విద్య శిబిరాలు నిర్వహణ

*గంగారం జనవరి28ప్రభాతవా ర్త*

గంగారం మండలం లోని మడగుడా ఆశ్రమ పాఠశాలలో హైదరాబాద్ కు చెందిన వైస్ ఎన్ జి ఓ ఎస్ తరుపున విద్యార్థులకు పది రోజుల పాటు క్యాంపు నిర్వహణ జరుగుతుంది, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు,




రామూర్తి మాట్లాడుతూ సుదూరప్రాంతాల్లో నివసిస్తున్న పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు ఉన్నత విద్యను అభ్యసించడం తో పాటు విభిన్నరంగాలలో ఉపాధిని పొందుటకు అవసరమైన నైపుణ్యాలను అందించడం ,అబ్బాయి లు యూక్త వయస్సు రాగానే వారు ఎదుర్కొనే సమస్య,సవాళ్ల ను మార్పులను ఎదుర్కోవడానికి హైదరాబాద్ వైస్ ఎన్ జి ఓ ఎస్ వారు బాయ్స్ పోర్ చేంజ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు అబ్బాయిలు వారి శరీరాలు పరిసరాలు,ఆరోగ్యకరమైన సంబంధాలు,వారి హక్కులు మొదలైన వాటి గురించి ఆవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు సుదూర ప్రాంతాల వాళ్ళు పాల్గొనాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో,పిల్డ్ కో ఆర్డినేటర్,జ్ఞానేశ్వర్,కౌన్సి లర్, సాయి రితికేశ్,నికిలేశ్వర్, ,ఉపాధ్యాయులు, లక్ష్మీనర్సు ,సంతోష్,నాగేశ్వరరావు ,రంజీత్,తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్తు విద్య అవకాశాలపై వాయిస్ 4 గర్ల్స్ అవగాహన సదస్సు

*కొత్తగూడ జనవరి 28 ప్రభాత వార్త*

వాయిస్ 4 గర్ల్స్ స్వచ్ఛంద సంస్థ హైదరాబబాద్ కమిషనర్ చీఫ్ ట్రైబల్ వెర్వేర్ వారి నుండి అగ్రిమెంట్ కుదుర్చుకొని ఐ టీ డీ ఏ వరంగల్ పరిధిలోని ఆశ్రరు పాఠశాలలో 7వ, 8వ తరగతి బాల బాలికలకు అవగాహన తరగతులు గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ప్రోగ్రామ్ ఐరియడ్ జనవరి 2025 నుండి ఫిబ్రవరి 2026 వరకు జరుసతుంది.మొత్తం1400 మంది విద్యార్థి.నిలకు అతవాహన కల్పించడం వీరి ఉద్దేశ్యం విద్యార్థినిల శారీరక, మానసిక ఆరోగ్యము, భవిష్యత్తు విద్యావకాశాలు, బాలికల హక్కులపై అవగాహన, స్వీయ రక్షణ మొదలగు అంశాలపై ఉదయం 8.30 గల నుండి సాయంత్రం వరకు 10 రోజుల పాటు అనగా 27.01.2025 నుంది 0502.2026 వరకు తరగతులు ఈ పాఠశాలలో జరుగుతాయి. ఇట్టి అవగాహన కార్యక్రమానికి గంగారం ఆశ్రమ బాలికల పాఠశాల నుంచి 7వ, 8వ తరగతుల విద్యార్థినలు కుంగా హాజరు కావడం జరిగింది.68 కార్యక్రమానికి రిపోర్టింగ్ ఆఫీసర్ లు అనూష పద్మావతి, ఫీల్డ్ కోఆఙ్జకేటర్ పూజిలు వద్దే, కౌన్సి లర్లుగా,అనన్య, ఉష సాయి,మైచి,లు హాజరు అవునూ కార్యక్రమాన్ని నిర్వహ స్తున్నారు ప్రాంరంభ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి,ఉపాద్యాయ పాల్గొనడం జరిగింది.



## శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త**

ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినం వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ మంగళవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో డిసిపి లు ఏ. ఎస్పీ ,ఎసిపిలు,ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమ్మోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొద్కలెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గత ఏడాది సమన్వయంతో పనిచేసి కొద్ది వరకు నేరాలను నియంత్రించగలిగామని. ఇదే స్ఫూర్తితో గత అనుభవాలను దృష్టిలో వుంచుకొని మరింత మెరుగైన పనితీరు ప్రదర్శిద్దామని, బాధ్యాయుతంగా పనిచేయాలని. నేరాలను కట్టడి కోసం ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేయాలని. మహిళలకు సంబందించే వచ్చే కేసుల పట్ల అధికారులు తక్షణమే స్పందించాలని పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని. ప్రధానంగా ముందస్తు సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు,షేక్ సలీమా,రవీందర్, ఏ. ఎస్పీ చేతన్ తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

## గుంటూరు పల్లె రైతులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**జనవరి 28, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :**

జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మమునూర్ ఎయిర్పోర్ట్ పై మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గుంటూరు పల్లె రైతులతో సమీక్ష నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిర్పోర్ట్ వలన జిల్లా ఎంతో అభివృద్ధి జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా వరంగల్లు పారిశ్రామిక జిల్లాగా ఎదుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా గుంటూరు పల్లె రైతులు మాట్లాడుతూ రోడ్డు కనెక్టివిటీ కావలసిందిగా కోరగా అట్టి విషయంపై ఆర్ అండ్ బి ఈ ఇ జితేందర్ రెడ్డి మరియు రెవెన్యూ అధికారులైన ఖిలా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వరావు ను పరిశీలించవలసిందిగా ఆదేశించడమైనది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , డిఆర్ఓ విజయలక్ష్మి ఆర్డీవో సత్యపాల్ రెడ్డి సంబంధిత అధికారులు గుంటూరు పల్లె రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించడం అందరి బాధ్యత

**జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్**

**మహబూబాబాద్,జనవరి28,ప్రభాతవార్త:**

రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. రోడ్డుభద్రతా మాసోత్సవాల సందర్భంగా టౌన్ పోలీస్ స్టేషన్ నుండి చేపట్టిన బైక్ ర్యాలీని ఎస్పి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాధాల్లో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు భద్రతా వారోత్సవాల నుండి మాసోత్సవాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాధాల కారణంగా మరణిస్తున్న వారిలో 60 నుండి 70శాతం యువతే ఉన్నారన్నారు. జిల్లాను యాక్సిడెంట్ ఫ్రిగా మార్చడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల కాలంలో ట్రాఫిక్ నిబందనలు కఠినంగా అమలు చేస్తున్నామని, రాష్ డ్రైవింగ్ చేసి కష్టాల పాలవకుండా బాధ్యతగా ఉండాలన్నారు. పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు ఒకసారి ఆలోచించాలని గుర్తుచేశారు. రోడ్డు ప్రమాధాలు జరిగినప్పుడు తక్షణం స్పందించి సహాయం చేస్తున్న శ్రీనివాస్ అనే యువకున్ని సన్మానించి హెల్మెట్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, టౌన్ సిఐ దేవేందర్, రూరల్ సిఐ సర్వయ్య, ఎస్బి ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, బయ్యారం సిఐ రవి, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ శంకర్, ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు..

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:**

కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతీ కేసులో ఖిక్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ఖి ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీసు అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, విజుబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అదుపుచేస్తూ, సత్వరమే స్పందించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.



## తాడ్వాయికీ వన్నెతెచిన క్రీడాకారులు

**కాల్వపెల్లి, వెంగళాపురం విద్యార్థుల ఘనకీర్థి,**
**అభినందించిన సీతక్క,కలెక్టర్ దావాకర్, ఎస్పీ శబరీష్ ,**
**ఆ ఇద్దరిని ఘనంగా సన్మానించిన తాడ్వాయి ఎస్సై,**
**పట్టలేన ఆనందంలో మండలప్రజలు ప్రజాప్రతిని ధులు..**

**తాడ్వాయి ప్రభాతవార్త (28జనవరి)**

పోలీసులు నిర్వహించిన రోడ్డుభద్రతావారోత్సవాలు జిల్లాప్రజలకు క్రీడాకారులకు సంతృప్తిని, సంతోసాన్నిచ్చింది. తాడ్వాయిమండలం జిల్లాలోనె ఘనకీర్తి జెండా ఎగుర వేసింది.వేలాది మందిలొ ఇద్దరు యువక్రీడాకారులు మూడు కిలోమీటర్ల పరుగుపందెంలో టాఫర్లుగా నిలవడం ఘనకీర్తిని చాటారు. జిల్లాకలెక్టర్ దివాకర్ టి,ఎస్, ఎస్పీశబరీష్ పిలిచి అభినందించడం అందరిని అశ్చర్యపరచింది. తొమ్మిదిమండలాల నుంచి మందలాది మంది బాలబాలికలు, యువతి,యువకులు ఈరన్నింగ్ పోటీలలో పోల్గొనడం ఆశ్చర్యం కలిగించింది. తాడ్వాయి ఎస్సైశ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది ఎంతో శ్రమతో పనిచేశారు. మండలం నుంచిబారీఎత్తున యువక్రీడాకారులు హాజరై మండలానికి జిల్లాస్తాయిలో ఘనకఖర్తి తేవాలని చేసినకృషి పలించింది. మండలప్రజలు, ప్రజాప్రతినిధులు పలుశాఖల ఉద్యోగులు,పాత్రికేయులు, హర్షంవ్యక్యం చేస్తున్నారు.మొత్తానికి తాడ్వాయి మండలం కీర్తి ప్రతిష్టలు జిల్లానలుమూలల నిలిచాయి. ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,, ఎస్సై,చింతనారాయణ, సిబ్బంది కానిస్టేబుల్స్ జాజస్బయ్య,పూజారిరమేష్, ఆర్మీ రమేష్, హెడ్ వెంకన్న ,హోంగార్డులు, మిగతాకానిస్టేబుల్స్ కుమండల ప్రజలు అభినంద లు తెలిపారు. ఆఇద్దరు. యువక్రీడాకారు లకు స్టేషన్ లొ మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. ఖరీదైన బూట్లను బహుకరించి, శాలువతో సన్మానించి అభినంచారు. జిల్లాకేంద్రంలొ నిర్వహించే త్రి కే రన్నింగు పరుగు పందెం మండలంలో ఒకఅలజడి సృష్టించింది. అన్నిస్కూల్లు ఆరోజు హడావుడిగా ఉన్నాయి. ఆయాపాఠశాలలకు చెంది పీ డీ లు వ్యాయమ ఉపాద్యాయులు ఎంతోకృషిచేసి విద్యార్థులను సిద్దంచేసి పోలీసు వారోత్స వాల రన్నింగు పోటీలకు పంపించారు. విద్యార్థులు చదువుతొ పాటుగ క్రీడల్లొ ఎదిగి దేశానికి ఆదర్సంగా నిలుస్తూ గ్రామానికి, మండలానికీ, కనిపెంచిన తల్లిదండ్రులకు పేరుతీసుక రావాలని కోరు కుందా మన్నారు.



## తెలంగాణ రాష్ట్ర బాలికల క్రికెట్ అండర్17 జట్టుకు ఎంపికైన సహస్ర

**అభినందించిన హనుమకొండ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గుగూలోత్ అశోక్ కుమార్**

**బాలికలు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**



**జనవరి 28, ప్రభాతవార్త బాలసముద్రం :**

హనుమకొండ జిల్లా కేంద్రంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం( జె.ఎన్.ఎస్) లో గత మూడు సంవత్సరాల నుండి క్రికెట్ శిక్షణ తీసుకుంటూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర బాలికల క్రికెట్ అండర్17 జట్టుకు ఎంపికైన క్రికెట్ క్రీడాకారిణి సహస్రను మంగళవారం హనుమకొండ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గూగులోత్ అశోక్ కుమార్ అభినందించారు. బాలికలు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షించారు. దండుగల రవిరాజ్ సుష్మల కూతురైన సహస్ర ఇటీవల ఖమ్మం లో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.జి.ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాలికల అండర్17 క్రికెట్ పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు తరఫున ఆడుతూ ఆల్ రౌండర్ గా మంచి ప్రదర్శన కనబరిచి, తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైందని తెలిపారు. ఫిబ్రవరి 2 నుండి హర్యానా రాష్ట్రంలోని పంచకుల లో జరిగే జాతీయస్థాయి బాలికల అండర్ 17 క్రికెట్ పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబరిచి జిల్లాకు ,రాష్టానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని బాలికల క్రీడలకు ఎనలేని కృషి, ప్రోత్సాహంతో పాటు అన్ని విధాల తోడ్పాటునందించడానికి ఎల్లవేళలా హన్మకొండ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఎల్లవేళల ముందుంటుందని తెలిపారు. తన కోచింగ్ తో బాలురులతో సమానంగా బాలికలకు క్రికెట్ లో శిక్షణ ఇస్తూ వారిని రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి కి అందిస్తున్న డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ(డిఎస్.ఏ) క్రికెట్ కోచ్ మహమ్మద్ అఫ్జల్ ను ప్రత్యేకంగా అభినందించారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్.జి.ఎఫ్.ఐ) హన్మకొండ జిల్లా సెక్రెటరీ దస్రు నాయక్, వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి మార్నేని ఉదయభాను రావు, బండారి ప్రభాకర్, మహమ్మద్ అస్లాం, జమ్నాస్టిక్ కోచ్ నరేందర్ మరియు పి.టి. ననూగురి రమేష్, లు సహస్ర ను అభినందించారు.